RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 179 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | బుధవారం, జనవరి 07, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 179 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Wednesday, January, 7, 2026 | PAGES : 8 RS : 4 /- |



## ఇక్కడే ఉంటా.. దమ్ముంటే వచ్చి నన్ను పట్టుకో

### ట్రంప్‌కు కొలంబియా అధ్యక్షుడి సవాల్


ఢిల్లీ,: వాషింగ్టన్, బొగొటా మధ్య ఉద్రిక్తతలు శరవేగంగా పెరుగుతు న్నాయి. వెనిజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా దళాలు అదుపులోకి తీసుకున్న కొన్ని రోజులకే ఇప్పుడు కొలంబియా వంతు వచ్చిందన్నట్లుగా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర వ్యాఖ్యలకు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఏకంగా.. నన్ను వచ్చి పట్టుకో. నేను ఇక్కడే ఎదురుచూస్తున్నాః అంటూ బహిరంగ సవాల్ విసిరారు. గత వారాంతంలో మదురో అరెస్ట్‌ను ఓ పెద్ద విజయంగా అభివర్ణించిన ట్రంప్, ఇప్పుడు తన దృష్టిని కొలంబియా వైపు మళ్లించారు. కొలంబియా కూడా ‹చాలా అనారోగ్యంతో ఉందని, కొకైన్ తయారుచేసి అమెరికాకు అమ్మే ఓ అనారోగ్యకర వ్యక్తి దేశాన్ని నడిపిస్తున్నారని పెట్రోను ఉద్దేశించి తీవ్రంగా విమర్శించారు. అతనికి కొకైన్ మిల్లులు, ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇదంతా ఎక్కువ కాలం సాగదుః అని ట్రంప్ హెచ్చరించారు. కొలంబియాలో కూడా అమెరికా ఆపరేషన్ ఉంటుందా? అని విలేకరులు అడగ్గా, నాకు ఇది మంచి ఆలోచనలాగే ఉంది.. అని బదులిచ్చారు.



## కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

- మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన
- నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
- నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
- పారిశ్రామిక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
- హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ..మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సందర్భం గా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమా ర్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరి స్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుం ది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు. ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధిం చి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధి కారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛంద ంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుం టుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూష న్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నా మని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్ మెంట్'ను అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.



## వెనెజువెలా అధ్యక్ష భవనం వద్ద కాల్పులు

### మాకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా

కారకాస్, జనవరి6 : వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు, పేలుళ్లు కలకలం రేపాయి. అధ్యక్షుడు నికోలస్ మదురోను యూఎస్ భద్రతా సిబ్బంది అరెస్ట్ చేసి తీసుకెళ్లిన తరువాత వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్ ప్రమాణం స్వీకారం చేశారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే అంటే సోమవారం రాత్రి సమయంలో కారకాస్‌లోని అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరించింది.

## 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణ ంగానే పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శాసనమండలిలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులకు సులువుగా ఉండే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని తీసుకొచ్చా మన్నారు. తెలంగాణ రైజింగ్ సదస్సులో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఈనెల 19న మరోసారి వరల్డ్ ఎకనమిక్ సమిట్‌కు వెళుతున్నా మని, భారీగా పెట్టుబడులు తీసుకొస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

- మా హయాంలోనే 90శాతం పనులు పూర్తి
- పదిశాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు వాడుకోవచ్చు
- పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై బిఆర్ఎస్
- కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందో ?
- రిజర్వాయర్లను సందర్శించిన బిఆర్ఎస్ నేతలు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



## ఎపి ట్రాప్‌లో కాంగ్రెస్ పడిపోతోంది

మహబూబ్‌నగర్, జనవరి6 :పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 10 శాతం పనులను పూర్తిచేస్తే నీళ్లను వాడుకోవచ్చని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ నేతలు పడిపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90 శాతం పూర్తయ్యాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. రూ.32 వేల కోట్ల పనులు బీఆర్ఎస్ పూర్తి చేసిందని తెలిపారు. రూ.27 వేల కోట్ల బిల్లులు చెల్లించామని పేర్కొన్నారు. కేసీఆర్ వచ్చాక తెలంగాణ నీటి లభ్యత గురించి తెలియజేశారని అన్నారు. ముందే అప్రమత్తమైతే తెలంగాణ నీటి వాటాను కోల్పోయేది కాదని అభిప్రాయపడ్డారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వ్టటెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..



## తెలంగాణ కుంభమేళా మన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర

మేడారం,తెలంగాణ దిశ :
తెలంగాణ కుంభమేళా మన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర 2026 జనవరి 28 నుండి జనవరి 31 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నది. దేశం లోని కేంద్ర మంత్రులు, వివిధ రా(ష్టాల ముఖ్యమ ంత్రులు, మంత్రులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని నిలువెత్తు బంగారాన్ని సమర్పించనున్నారు. జనవరి 28న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులును గద్దెల వద్దకు తీసుకురావడంతో జాతర ప్రారంభం కానుంది. జనవరి 29న చిలకలగుట్ట నుంచి సమ్మక్క దేవతను గద్దెల వద్దకు చేరుస్తారు. జనవరి 30న సమ్మక్క-సారక్క అమ్మవార్లకు ప్రజలు మొక్కు లు సమర్పించుకుంటారు. జనవరి 31న దేవతల వన ప్రవేశంతో మహా జాతర ముగుస్తుంది. మేడారం సమ్మక్క సారక్క జాతర అనేది తెలంగాణ రాష్ట్రం లోని ఇప్పటి ములుగు జిల్లా ( పూర్వపు వరంగల్ జిల్లా ) తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర.

- -2026 జనవరి 28 నుండి జనవరి 31వరకు జరగనున్న మహా జాతర
- -దేశములోనే అతి పెద్ద గిరిజన జాతరగా గణతికెక్కిన మేడారం జాతర
- -అమ్మవార్లను దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుండి హాజరుకానున్న కోటిన్నరకు పైగా భక్తజనం



## సోయా కొనుగోళ్లపై ఆందోళన

- బీఆర్ఎస్ పిలుపుతో జిల్లా బంద్
- స్వచ్ఛందంగా వాణిజ్య సంస్థల మద్దతు
- మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అరెస్ట్

**ఆదిలాబాద్,తెలంగాణ దిశ :** ప్రభుత్వం వెంటనే సోయా కొనుగోళ్ల చేపట్టాలని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బంద్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో పట్టణంల వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పట్టణంలో బిఆర్ఎస్ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ క్రమంలో ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించడానికి మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించారు. సోయా కొనుగోలులో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు, సరైన రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈక్రమంలో ఆర్టీసీ డిపో వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. జోగు రామన్నతో సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోయా కొనుగోలుపై బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి : రావుల వెంకట్ రెడ్డి





**భద్రాచలం,జనవరి 06, (తెలంగాణ దిశ)** : తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ గా పోటీ చేస్తున్న రావుల వెంకటరెడ్డి కోరారు. భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం, కార్యదర్శి పి శ్రీనివాసాచారి అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో రావుల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. భద్రాచలం బార్ అసోసియేషన్ సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ న్యాయవాదుల హక్కుల కోసం నిరంతరం పోరాడి హక్కులను సాధించుకునేందుకు తాను చేసే పోరాటానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి న్యాయవాది పేరు నమోదు సమయంలోనే హెల్త్ కార్డు జారీ అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. తెలంగాణలో జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. న్యాయవాదులకు ఉపకార వేతనాలు అందేలా చర్యలు తీసుకునేందుకు కట్టుబడి ఉన్నట్లు హామీ ఇచ్చారు. అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ ప్రతి న్యాయవాదికి హక్కు అని స్పష్టం చేస్తూ, అవసరమైన న్యాయవాదులందరికీ సంక్షమం చేరేలా కృషి చేస్తానన్నారు. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయడంతో పాటు, అవసరమైన సవరణలు జరిగేలా బార్ కౌన్సిల్ మరియు ప్రభుత్వంతో సమన్వయం చేస్తానని స్పష్టం చేశారు. న్యాయవాదుల భద్రత, గౌరవం, మరియు హక్కుల పరిరక్షణ కోసం తగిన ప్రతి వేదికపై గళం వినిపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాసన్, భద్రాచలం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు టి చైతన్య, విద్యాసాగర్, మస్తాన్, కొలిచలం నవీన్, సాధనపల్లి సతీష్, కాపుల ప్రకాష్, అంబేద్కర్, సాయి వంశీ, తరుణి, శారద రెడ్డి, అరుణశ్రీ, అంజలిలతో పాటు భద్రాచలం న్యాయవాదులు పాల్గొన్నారు. సభ ముగింపు సమయంలో తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని కోరిన రావులవెంకట్ రెడ్డిని భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణపై శ్రద్ధ వహించాలి

### - జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 06, (తెలంగాణ దిశ)** : జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో ఎన్నికల నేపథ్యంలో ఓటరు లిస్టు పై పొలిటికల్ పార్టీ సభ్యులతో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ జిల్లాలోని మూడుచింతలపల్లి, ఎల్లంపేట్, ఆలియాబాద్ మున్సిపాలిటిలలో త్వరలో జరగనున్న ఎన్నికలను పురస్కరించుకొని ఓటర్ల జాబితా సవరణపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ ప్రక్రియలో పార్టీ సభ్యులు తమ వంతు సహకారం అందించాలన్నారు. అందులో భాగంగా ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో బోగస్ ఓట్లు, డెత్ కేసులను, డబుల్ ఓట్లను తొలగించాలని అన్నారు. ఈసారి జరిగే ఎన్నికలలో బ్యాలెట్ బాక్సుల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. వార్డుల రీ ఆర్గనైజేషన్ లో బూత్ లు మారిన వారిని సవరించాలని సూచించారు. వార్డులకు సంబంధించిన కాలనీలలో ప్రజలకు అనుకూలంగా ఉండేలా దగ్గరగా బూత్ లను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ బూత్ లను ఎక్కువగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైన మార్పులు చేర్పులకు సంబంధిత ఫారంలలో నమోదు చేసుకోవాలన్నారు. బూత్ లెవెల్ ఏజెన్సీల వారి ద్వారా బోగస్ ఓట్లను తొలగించాలన్నారు. నిజమైన మార్పులు ఏమైన ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియను కొత్తగా నమోదు చేసుకునే వారు ఫారం 6 లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం అన్ని పార్టీల సభ్యులు తెలిపిన సమస్యల పై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

ఈ సమావేశంలో జిల్లా డిఆర్ఓ హరిప్రియ, ఆర్డీడిఓ సాంబశివరావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ మతిన్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో 26 సంవత్సరాలుగా విశ్వసనీయ సేవలను అందిస్తున్న మహావీర్ బ్యాంక్









**హైదరాబాద్, జనవరి 06, (తెలంగాణ దిశ)** :గత 26 సంవత్సరాల నుంచి హైదరాబాద్ లో బ్యాంకింగ్ సేవల్లో మహావీర్ బ్యాంక్ విశ్వసనీయమైన సేవలను అందిస్తుందని బ్యాంక్ చైర్మన్ అశోక్ కొఠారీ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో బ్యాంకు చైర్మన్ గా ఎన్నికైన అశోక్ కొఠారీ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మకం, పారదర్శకత, కేంద్రీకృత బ్యాంకింగ్ విలువలను కొనసాగిస్తుందన్నారు. ఇందుకు నగర వ్యాప్తంగా తమకు పెరుగుతున్న కస్టమర్లే నిదర్శనం అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో ఎన్నికైన నూతన నాయకత్వంలో మరింత మెరుగైన సేవలను వినియోగదారులకు అందిస్తామన్నారు. బ్యాంకు సీనియర్ వైస్ చైర్మన్‌గా హరినారాయణ్ వ్యాస్, వైస్ చైర్మన్‌గా మహావీర్ చంద్ కొఠారీ బాధ్యతలు స్వీకరించారు. తమ సమర్ధ నాయకత్వం, నిరంతర మార్గదర్శకత్వంలో హైదరాబాద్ ప్రజలకు సేవ చేయడంలో తన నిబద్ధతను మరింత బలోపేతం చేయడం బ్యాంక్ లక్ష్యమన్నారు. నిరాడంబరమైన ప్రారంభం నుంచి మహావీర్ బ్యాంక్ తన పాదముద్రను క్రమంగా విస్తరిస్తుందన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని కీలక ప్రదేశాలలో 11 శాఖలను కొనసాగిస్తుందన్నారు. వీటి ద్వారా కస్టమర్లకు బ్యాంకింగ్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకోవచ్చామని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన పాలన, కస్టమర్ ట్రస్ట్, బలమైన కార్యాచరణ ఫ్రేమ్‌వర్క్ ద్వారా ఈ ప్రాంతంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సహకార బ్యాంకులలో మహావీర్ బ్యాంక్ ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. సమ్మిళిత వృద్ధి, వినూత్న బ్యాంకింగ్ పరిష్కారాలు, నైతిక పద్ధతుల పట్ల నాయకత్వం మరింత అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ఇందుకోసం స్పష్టమైన దృక్పథంతో అనుభవజ్ఞులైన నాయకత్వంతో నగర వ్యాప్తంగా వినియోగదారులు, వ్యాపారులు, సంఘాలకు మద్దతు ఇవ్వడంలో మహావీర్ బ్యాంక్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ముందుకు సాగుతున్నప్పుడు, మహావీర్ బ్యాంక్ తన బ్రాంచ్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేస్తుందన్నారు. కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి, నగరం యొక్క ఆర్థిక పర్యావరణ వ్యవస్థకు సానుకూలంగా సహకరించడానికి మహావీర్ బ్యాంక్ కట్టుబడి ఉందన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగకుండా చర్యలు

### - సైనిక్ పురి విద్యుత్ ట్రాన్స్ మిషన్ డిఈ అన్వర్ పాష




**కుషాయిగూడ, జనవరి 06, (తెలంగాణ దిశ)** : సైనిక్ పురి డివిజనల్ పరిధిలోని కాలనీలలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు చేపడతామని సైనిక్ పురి విద్యుత్ ట్రాన్స్ మిషన్ డిఈ అన్వర్ పాష పేర్కొన్నారు. కుషాయిగూడ, చర్లపల్లి ఎన్ ఎన్ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలోని కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన తక్షణమే మరమ్మతు చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం కాలనీ కమిటీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి, డిఇ అన్వర్ పాషకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎన్ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం సాంకేతిక సమస్య తలెత్తిన విషయం తెలుసుకొని అధికారులు మరమ్మత్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.నాగారం సబ్ స్టేషన్ నుంచి లింక్ ద్వారా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరిగిందన్నారు.

**రూ.50 లక్షలతో కొత్తగా 11వి బై ఫర్ కేషన్ ఫీడర్ ప్రారంభానికి సిద్ధం**

సబ్‌స్టేషన్ల మీద భారం తగ్గించేందుకు కొత్తగా రూ. 50 లక్షల వ్యయంతో చేపట్టిన నాగార్జున కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో 11వి విద్యుత్ బై ఫర్ కేషన్ ఫీడర్ పనులు పూర్తి కావచ్చు అన్నారు. వారం రోజుల వ్యవధిలో కొత్త విద్యుత్ ఫీడర్ ను ప్రారంభించి విద్యుత్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నామని డిఇ అన్వర్ పాషతెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ఏడిఈ రాందాస్, కుషాయిగూడ సెక్షన్ ఏఈ బాలరాజ్, శివసాయినగర్ సంక్షమ సంఘం ప్రతినిధులు బర్ల రామచంద్రారెడ్డి, కొండగళ్ల అశోక్, షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ ప్రాంతంలో బస్ స్టాప్ షెల్టర్లు ఏర్పాటు చేయాలి

### - కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**మల్లాపూర్, జనవరి 06, (తెలంగాణ దిశ)** :మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో బస్సు షెల్టర్లు నియమి నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కోరారు. ఈ మేరకు నాచారం డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్ మల్టీ స్టీల్ కంపెనీ నుండి ఎన్ఎఫ్ సి రోడ్ మార్గంలోఉన్న మల్టీ స్టీల్ బస్ స్టాప్ తో పాటు మల్లాపూర్ లోని పలు బస్ స్టాప్ ల వద్ద షెల్టర్లు లేక వేచి ఉండటానికి స్థానిక ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఆయా బస్ స్టాప్ లలో షెల్టర్లు నిర్మించాలని కోరారు. ఇందుకు డీసీ సానుకూలంగా స్పందించి, వెంటనే తగిన పనులు ప్రారంభించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి రాంచందర్, కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ సంయుక్త కార్యదర్శి వుండం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి రంకు, శ్రవణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కాలనీలలో పాదయాత్ర

### - కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్





**ఏఎస్ రావునగర్, జనవరి 06, (తెలంగాణ దిశ)** :ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కాలనీలలో పాదయాత్రలు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ అన్నారు. మంగళవారం ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని న్యూ శ్రీనివాస్ నగర్, మారుతి నగర్, జై జవాన్ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కాలనీలలో పర్యటించే ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నామని అన్నారు. పరమేశ్వర్ రెడ్డి సహకారంతో కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో స్థానికులు విద్యుత్తు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. తక్షణమే విద్యుత్తు డిఈ అన్వర్ పాష దృష్టికి సమస్యలను తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన డిఈ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాహెబ్, సలీం, రహమతుల్లా, వారియర్ రాధాకృష్ణ, శ్రీనాథ్, జానీ, ఇబ్రహీం, జీఎం పీరా, ఉపేందర్ రెడ్డి, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన మహావీర్ బ్యాంక్ బోర్డు డైరెక్టర్ల వీరే...







**హైదరాబాద్, జనవరి 06, (తెలంగాణ దిశ)** :హైదరాబాద్‌లో 1999 నుండి సేవలందిస్తున్న ప్రముఖ సహకార బ్యాంకు మహావీర్ బ్యాంక్ ఇటీవల జరిగిన ఎన్నికల తర్వాత కొత్తగా ఎన్నికైన డైరెక్టర్ల బోర్డును ప్రకటించింది. 26 సంవత్సరాల విశ్వసనీయ బ్యాంకింగ్ సేవ యొక్క వారసత్వంతో, బ్యాంక్ స్థిరమైన వృద్ధికి, కస్టమర్ విశ్వాసానికి తోడ్పడేందుకు తన పాలన, నాయకత్వాన్ని బలోపేతం చేస్తూనే ఉంది. ఎన్నికలలో చైర్మన్‌గా అశోక్ కొఠారీ, సీనియర్ వైస్ చైర్మన్‌గా హరినారాయణ్ వ్యాస్, వైస్ చైర్మన్‌గా మహావీర్ చంద్ కొఠారీ ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నుకోబడిన బోర్డు, బ్యాంక్ యొక్క ప్రధాన విలువలైన నమ్మకం, పారదర్శకత సేవా శ్రేష్ఠతలను నిలబెట్టడానికి కట్టుబడి ఉన్న అనుభవజ్ఞులైన నాయకత్వాన్ని ఒకచోట చేర్చిందన్నారు.

కొత్త బోర్డు మార్గదర్శకత్వంలో హైదరాబాద్ అంతటా వ్యక్తులు, వ్యాపారాలు, కమ్యూనిటీలకు సేవ చేయడంలో మహావీర్ బ్యాంక్ తన పాత్రను మరింతగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బ్యాంక్ ప్రస్తుతం నగరంలోని కీలక ప్రదేశాలలో 11 శాఖలను నిర్వహిస్తుందన్నారు. ఈ ప్రాంతంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సహకార బ్యాంకులలో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు.

కార్య నిర్వాహక సామర్థ్యం, కస్టమర్, కేంద్రీకృత కార్యక్రమాలు, స్థిరమైన వృద్ధిని కొనసాగించడానికి నాయకత్వం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్, సిఈఓ విజయ్ కుమార్ చౌదరితో బోర్డు సన్నిహితంగా పని చేస్తుంది. కొత్తగా ఎన్నికైన బోర్డు పాలనను బలోపేతం చేయడానికి, బ్యాంకింగ్ సేవలను విస్తరించడానికి మహావీర్ బ్యాంక్ యొక్క సమగ్ర, బాధ్యతాయుతమైన బ్యాంకింగ్ మిషన్‌ను బలోపేతం చేయడానికి తన నిబద్ధతను వ్యక్తం చేసింది.

# సంపాదకీయం

## అగ్రరాజ్యానికి షాక్!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు ఎగుమతి రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సుంకాలు భారత వస్త్రాలు, రసాయనాలు, ఆభరణాలు, ఆక్వా రంగాలపై గణనీయమైన ఒత్తిడిని తెచ్చాయి. అయినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సుంకాలపై బహిరంగంగా స్పందించకుండా, నిశ్శబ్దంగా వ్యూహాత్మక చర్చలకు పరిమితమయ్యారు. మోదీ కాళ్లబేరానికి వస్తాడని భావించిన ట్రంప్‌కు భంగపాటే ఎదురైంది. ఇది భారత దీర్ఘకాలిక వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని గుర్తు చేసింది. భారత్ అమెరికా ఒత్తిడికి లొంగకుండా ఇతర దేశాలతో సంబంధాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. దీంతో సైలెంట్‌గా అగ్రరాజ్యానికి షాక్ ఇవ్వబోతోంది. అగ్రరాజ్యానికి కోపం వస్తే చాలు ఒకప్పుడు ఇండియా ఇబ్బంది పడేది. అగ్రరాజ్యం ఇబ్బంది పడకుండా నడుచుకునేది. తన ఇబ్బంది పడినప్పటికీ అగ్రరాజ్యానికి ఏమీ కాకుండా చూసుకునేది. శ్వేత దేశం నుంచి అధ్యక్షుడు లేదా ఆ స్థాయి వ్యక్తులు వస్తే ఇండియాలో ఒక రకమైన వాతావరణం నెలకొనేది. అధ్యక్షుడి సేవలో తరించేందుకు మన దేశ వ్యవస్థలు పోటీపడేవి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి.. ఇతర మంత్రులు వంగి వంగి సలాం చేసేవారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. అగ్రరాజ్యం అంటే సులభంగా తీసుకునే స్థాయికి భారత్ వచ్చేసింది. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయిన తర్వాత అగ్రరాజ్యం విధివిధానాలలో పూర్తిగా మార్పులు వచ్చాయి. ముఖ్యంగా వాణిజ్యం విషయంలో ట్రంప్ అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. భారత్ అంటే చాలు మండిపడుతున్నారు. టారిఫ్ ల శాతాన్ని పెంచుకుంటూ పోతున్నారు. మొదట్లో అమెరికా తీసుకుంటున్న నిర్ణయం వల్ల మనదేశంలో ఇబ్బందికరమైన వాతావరణం తలెత్తింది. అగ్రరాజ్యం విధిస్తున్న షరతులను భారత్ ఎలా తట్టుకుంటుంది అనే అనుమానం అందరిలోనూ మొదలైంది. అయినప్పటికీ భారత్ 7.8% వృద్ధిరేటును నమోదు చేయడం విశేషం. ఇదే విషయాన్ని సగర్వంగా భారత ప్రధాని ప్రపంచ వేదికల ముందు చెప్పడం గమనార్హం.. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో భారత ప్రధాని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాశంగా మారిపోయాయి. గ్లోబల్ పరంగా చూసుకుంటే ఒక రకమైన వాతావరణం ఉంది. కొనుగోలు శక్తి తగ్గిపోయింది. ఉత్పత్తి కూడా పడిపోయింది. నిరుద్యోగం తారస్థాయికి చేరుకుంది. ఇలాంటి స్థితిలో భారత్ సూపర్ వృద్ధిరేటును నమోదు చేయడం గొప్ప విషయమని భారత ప్రధాని పేర్కొన్నారు. కొంతమంది విచ్ఛిన్నకారులు ఆర్థికంగా ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించినప్పటికీ భారత్ స్థిరంగా నిలబడిందని ప్రధానమంత్రి కొనియాడారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా మైక్రో ప్రాసెసర్ చిప్ లను తయారుచేసి భారతదేశం ప్రపంచ దేశాలకు షాక్ ఇచ్చింది. భారతదేశం విక్రం 32 బిట్ ప్రాసెసర్, 4 చిప్స్ తయారు చేసింది. ఇది తొలి మైక్రో ప్రాసెసర్ చిప్.. దీనిని ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ డెవలప్ చేసింది.. వాహక నౌకల్లో.. కఠినమైన పరిస్థితుల్లో పనిచేసే విధంగా దీనిని రూపొందించారు. సెమీ కండక్టర్ ఎకో సిస్టం ను ఇది పెంపొందిస్తుంది.. అయితే దీనిని కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలోనే భారత్ రూపొందించడం పట్ల ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఇక మన దేశంలో ఐదు సెమీ కండక్టర్ల నిర్మాణం అత్యంత వేగంగా జరుగుతోంది. దీనివల్ల టెక్నాలజీ మీద భారత్ మరింత గ్రిప్ సాధించనుంది. అగ్రరాజ్యం షరతులు విధించినప్పటికీ.. భారత్ ఏ మాత్రం భయపడలేదు. అంతే కాదు తన ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసుకునే మార్గాలను సుగమం చేసుకుంది. అందువల్లే మోడీలో ఈ స్థాయిలో కాన్ఫిడెన్స్ పెరిగింది. అది భారతదేశాన్ని మరింత ఆర్థికంగా శక్తివంతంగా మార్చేందుకు సహకరిస్తోంది. శాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనడం, భారత్?చైనా సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణ తర్వాత దెబ్బతిన్న భారత్?చైనా సంబంధాలు, ఇటీవలి కాలంలో స్థిరీకరణ దిశగా సాగుతున్నాయి. ఈ సమావేశంలో మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లు పరస్పర విశ్వాసం, ఆర్థిక సహకారం ఆధారంగా సంబంధాలను బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా, రెండు దేశాలు సరిహద్దు వివాదాలపై చర్చలను కొనసాగించడం, విమానాలు పునరుద్ధరించడం, వీసా నిబంధనలను సడలించడం వంటి చర్యలను చేపట్టాయి. ఈ చర్యలు ట్రంప్ సుంకాలకు ప్రతిస్పందనగా భారత వ్యూహాత్మక ఆలోచనను ప్రతిబింబిస్తాయి, ఇది అమెరికాపై ఆధారపడకుండా ఆసియా, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య సంబంధాలను విస్తరించే దిశగా సాగుతోంది. 2020 గల్వాన్ లోయ ఘర్షణలో భారత సైనికులు ప్రదర్శించిన పోరాట పటిమ చైనాకు భారత సైనిక సామర్థ్యాన్ని స్పష్టం చేసింది. గడ్డకట్టే చలిలోనూ భారత సైనికులు చూపిన ధైర్యం, చైనాతో సమాన స్థాయిలో చర్చలు జరిపేందుకు భారత్‌కు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఈ ఘటన తర్వాత, ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదాలపై చర్చలు కొనసాగుతున్నాయి, ఇవి శాంతి, స్థిరత్వాన్ని కాపాడే దిశగా ముందుకు సాగుతున్నాయి. ఈ సందర్భంలో, భారత్ తన సైనిక, ఆర్థిక శక్తిని ఉపయోగించి, చైనాతో సమతుల్య సంబంధాలను నిర్మించే ప్రయత్నంలో ఉంది, అదే సమయంలో అమెరికా ఒత్తిడిని తట్టుకుంటోంది. భారత్ తలొగ్గకపోవడంతో ట్రంప్ ఇప్పుడు మరో ఎత్తుగడ వేశారు. భారత్?ఇజ్రాయెల్ మధ్య ఆయుధ సాంకేతికత బదిలీని నియంత్రించాలని భావిస్తున్నప్పటికీ, భారత్ ఇప్పటికే ఇజ్రాయెల్ డ్రోన్‌లను ఆపరేషన్ సిందూర్ వంటి కార్యక్రమాల్లో విజయవంతంగా ఉపయోగించింది. ఇది భారత్ యొక్క సాంకేతిక సామర్థ్యాన్ని, ఇజ్రాయెల్‌తో బలమైన భాగస్వామ్యాన్ని సూచిస్తుంది. అదే విధంగా, ట్రంప్ యూరోపియన్ యూనియన్‌ను భారత్‌పై సుంకాలు విధించమని ప్రోత్సహిస్తున్నప్పటికీ, యురోపియన్ యూనియన్ దీనికి సుముఖంగా లేదు. 2002 గుజరాత్ అల్లర్ల తర్వాత అమెరికా, యురోపియన్ యూనియన్ ఆంక్షలు విధించినప్పటికీ, 2007లో యూరోపియన్ యూనియన్ ప్రతినిధులు గుజరాత్‌లో పర్యటించి, అమెరికా ఒత్తిడి లేకుండా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ప్రస్తుతం, రష్యా నుంచి దిగుమతి చేసుకున్న గ్యాస్‌ను భారత్ యురోపియన్ యూనియన్‌కు ఎగుమతి చేస్తోంది, ఇది యూరోపియన్ యూనియన్‌తో బలమైన వాణిజ్య సంబంధాలను సూచిస్తుంది. ఈ నేపథ్యంలో, ట్రంప్ సుంకాల వ్యూహం యూరోపియన్ యూనియన్‌పై ప్రభావం చూపే అవకాశం తక్కువ. భారత్ గతంలో 1998 అణు పరీక్షల తర్వాత, 2002 గుజరాత్ అల్లర్ల తర్వాత అమెరికా, యూరోపియన్ యూనియన్ ఆంక్షలను ఎదుర్కొంది. అయినప్పటికీ, ఈ ఆంక్షలను అధిగమించి, 2014లో అమెరికా మోదీని రెడ్ కార్పెట్‌తో స్వాగతించింది.

## ఎన్ఎస్ఎస్ వలంటీర్ల కృషి..

# వెల కట్టలేనిది...

విద్యార్థి దశ నుంచే సేవా భావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన కల్పించేందుకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తమ కళాశాలలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలోను, ప్రజలను సమాజ సేవ పట్ల చైతన్యపర్చడంలోను ఎన్ఎస్ఎస్ వలంటీర్ల కృషి వెల కట్టలేనిది. సమాజంలో ఉన్నవారిని చైతన్యపర్చడంతో పాటు, సమాజ సేవను తమ సేవగా భావించే భావజాలం విద్యార్థి దశ నుంచే అలవాటు చేయడం ద్వారా దేశ భవిష్యత్తుకు పునాదులు వేసినట్లవుతుంది. ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్ఎస్ఎస్‌లో వలంటీర్లుగా చేరతారు.

జాతీయ సేవా పథకం (నేషనల్ సర్వీస్ స్కీమ్ ) భారత ప్రభుత్వం చేత 1969 సంవత్సరం ప్రారంభించబడిన యువజన కార్యక్రమం. ఈ పథకాన్ని ప్రారంభించి నేటికీ 57 సంవత్సరాలు. ఇక దీని చరిత్రలోకి పోతే డా. డి.ఎస్. కొఠారి (1964-66) నేతృత్వంలోని విద్యా కమీషన్, విద్య అన్ని దశలలో ఉన్న విద్యార్థులను ఏదో ఒక విధమైన సామాజిక సేవతో ముడిపెట్టాలని సిఫారసు చేసింది. ఏప్రిల్ 1967 సంవత్సరంలో రాష్ట్రాల విద్యాశాఖ మంత్రి వారి సమావేశంలో దీనిని పరిగణనలోకి తీసుకున్నారు. అయితే అప్పటికే విశ్వవిద్యాలయ దశలో, స్వచ్ఛంద ప్రాతిపదికన ఉనికిలో ఉన్న నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సి సి) లో చేరడానికి విద్యార్థులను అనుమతించాలని, దీనికి ప్రత్యామ్నాయాన్ని నేషనల్ సర్వీస్ స్కీం (ఎన్ఎస్ఎస్) అని పిలువబడే కొత్త కార్యక్రమం రూపంలో వారికి అందించవచ్చని వారు సిఫార్సు చేశారు. 1969 సంవత్సరంలో సెప్టెంబరులో జరిగిన వైస్ చాన్సలర్స్ కాన్ఫరెన్స్ ఈ సిఫారసు ప్రకారంగా,సమస్యను వివరంగా పరిశీలించడానికి వైస్ చాన్సలర్లతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయవచ్చని సూచించారు. భారత ప్రభుత్వ విద్యపై జాతీయ విధానం ప్రకటనలో, పని అనుభవం, జాతీయ సేవ విద్యలో అంతర్భాగంగా ఉండాలని నిర్దేశించబడింది. మే, 1969 సంవత్సరంలో, విద్యా మంత్రిత్వ శాఖ, విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల విద్యార్థుల ప్రతినిధుల సమావేశం కూడా ఏకగ్రీవంగా 'జాతీయ సేవ జాతీయ సమైక్యతకు శక్తివంతమైన సాధనం కాగలదని ప్రకటించింది. పట్టణ విద్యార్థులను గ్రామీణ జీవితానికి పరిచయం చేయడానికి, తద్వారా దేశ పురోభివృద్ధికి, అభ్యున్నతికి విద్యార్థి సమాజం చేస్తున్న కృషికి చిహ్నంగా ఉంటుందని జాతీయ సేవా పథకం తీసుకరావడం జరిగింది. 1969 సెప్టెంబరు 24న అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ వి.కె.ఆర్.వి.రావు 37 విశ్వవిద్యాలయాలలో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) కార్యక్రమాన్ని ప్రారంభించి, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఈ పథకం అమలుకు సహాయం,సహకారాన్ని అడిగిగారు. విద్యార్థుల ప్రప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం. కానీ భావి భారతాన్ని నిర్ణయించవలసినది యువకులే. ప్రతి దేశ పురోభివృద్ధిలోనూ, ఉద్యమాలలోనూ విద్యార్థులు పాలుపంచుకుంటారు. ఒక్కొక్కసారి ఆవేశం ఎక్కువ కావచ్చు కానీ కల్లాకపటం తెలియని నిర్మల మనస్కులు వీరు. వీరు కూడా సంఘజీవులే, సంఘంలో భాగస్వాములే, కాబట్టి సంఘసేవ (సోషల్ సర్వీస్) వాళ్ళకి బాధ్యత ఉంది. విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా సంఘసేవ చేసే అవకాశాలున్నాయి. ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతా లక్షణం. అదేవిధంగా మనం పదిమందిలో ఉన్నప్పుడు మనవల్ల ఆ పదిమందికీ ప్రయోజనం వుండాలి- లేదా మనవల్ల మరొకరికి మేలు కలగాలి. ఆ విధంగా పరస్పర సహకారంగా, పరోపకారంగా, మంచిగా మెలగటమే సంఘసేవ. విద్యార్థుల్లో సామాజిక సేవా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే అవకాశాన్ని కల్పించడం ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యం. విద్యార్థుల్లో స్వచ్ఛంద సేవను ప్రోత్సహించేందుకు, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఎన్ఎస్ఎస్ కార్యక్రమం రెండు భాగాలుగా విభజించబడింది: సాధారణ కార్యకలాపాలు మరియు ప్రత్యేక క్యాంపింగ్ కార్యక్రమాలు. సాధారణ కార్యకలాపాలలో వారంవారీ సమావేశాలు, సమాజ సేవ, సామాజిక సేవా ప్రాజెక్ట్‌లు ఉంటాయి. ప్రత్యేక క్యాంపింగ్ కార్యక్రమాలు సాధారణంగా 7 రోజుల పాటు నిర్వహించబడతాయి, ఈ సమయంలో విద్యార్థులు శుభ్రపరచడం, మొక్కల పెంపకం మరియు ఆరోగ్యం, పారిశుధ్య కార్యక్రమాల వంటి సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. కళాశాలను పరిశుభ్రంగా వుంచటం- తోటలు పెంచటం- రోడ్లు వెయ్యటం. పరిసర గ్రామాలను దత్తత తీసుకొని ఆ గ్రామంలో రోడ్లు వేయటం, మురికి వాడలను శుభ్రపరచడం, జనాభా సమస్య నివారణను ప్రజలకు తెలియజేయడం. ధనవంతుల నుండి విరాళాలు సేకరించి బీదవారికి, అనాథలకు సహాయపడటం. పొదుపు ఆవస్యకతను, అంటు వ్యాధుల వల్ల వచ్చే అరిష్టాలను అరికట్టే విధానాలను ప్రచారం చేయడం దీని ముఖ్య లక్షణం.

# సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తాం..!

మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలని ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరం తరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులు కోవాలని నిర్ణయించుకుంటున్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని అందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు, పోరాడుతున్న సంస్థలతో వీలైనంత వరకు కలిసి పోరాడుతామని వివరించారు. ఈ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రితో లేదా ఆయన నియమించిన వ్యక్తులతో లేదా ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. మారిన తమ పార్టీ అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయడం తమ బాధ్యత అని, పార్టీలో ఈ అంశాన్ని అంగీకరించేవారు లేదా వ్యతిరేకించేవారు చర్చల్లో అంగీకరించి పాల్గొనే సహచరుల నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం తమతో అందుబాటులో ఉన్న పరిమిత క్యాడర్, కొంతమంది నాయకత్వ సహచరులు ఈ కొత్త విధానాన్ని పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైల్లో ఉన్న సభ్యులతో సంప్రదించేందుకు నెలరోజుల గడువు ఇస్తూ 'సీజ్ ఫైర్' చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా తమ అభిప్రాయాలను పంచుకునేందుకు కూడా తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అయితే, మావోయిస్టు పార్టీలో మారిన ఈ విధానం సంచలనం సృష్టిస్తున్నది. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యంలో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని విధంగా మావోయిస్టు నేత (అజ్ఞాత నేత) ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో వచ్చిన ఈ లేఖ మంగళవారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి, హోంశాఖ మంత్రులు శాంతిచర్చల పట్ల అనుకూలమైన వైఖరిని అవలంబించిన పాలక, అన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, ప్రజల ముందు మావోయిస్టు పార్టీ తన మారిన వైఖరిని స్పష్టంచేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతిచర్చలకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని ఈ ఏడాది మార్చి చివరి వారం నుంచి విజ్ఞప్తి చేస్తున్నట్టు మావోయిస్టు పార్టీ తెలిపింది.

# గొప్ప మార్పుకు ఆరంభం.. ఆమె ధిక్కారం..





అమ్మాయి 'వద్దు అందంటే వద్దనే' అర్థం.. అని కచ్చితంగా, కరాఖండిగా చెబుతున్న కాలం ఇది. కానీ, 19వ శతాబ్దంలో అమ్మాయి పరిస్థితి అలా లేదు. వివాహం ఆమె ఎంపిక కాదు. అది ఓ శాసనం. నిండా పదేళ్లు కూడా లేకుండా ఆడపిల్లకి పెళ్లి చేయడం అప్పుడు ఆనవాయితీ. సామాజిక కట్టుబాట్లకి లొంగిపోయిన ఎందరో ఆడపిల్లలు పట్టుమని ఇరవై ఏళ్లు కూడా నిండకుండా రెండు, మూడు గర్భస్రావాలతో, అరడజను మందికి పైగా పిల్లల తల్లులు. ఇంకా ఇలాంటి ఘోరాలు అప్పట్లో ఎన్నో.. ఆ పరిస్థితులని ధిక్కరించడం ఏ అమ్మాయి కలలో కూడా ఊహించని పరిణామం. కానీ, రుక్మాబాయి రౌత్ ఆ పనిచేసింది. బాల్యంలో తనకి జరిగిన వివాహాన్ని రద్దు చేయమని కోర్టుని ఆశ్రయించింది. 'జైలుకైనా వెళతా కాని భర్తతో కాపురానికి వెళ్లన'ని కరాఖండిగా చెప్పింది. ఈ సాహసం చేసినందుకు సమాజం ఆమెని ఎంతో అవమానించింది. అంతకుమించి నిందలు మోపింది. అయినా రుక్మా తన నిర్ణయాన్ని విడిచిపెట్టలేదు. పోరాడింది. సాధించింది. అలా భారత్‌లో తొలి విడాకులు తీసుకున్న మహిళగా చరిత్రల్లో తన పేరుని శాశ్వతంగా లిఖించుకుంది. ఆ రోజు ఆమె తీసుకున్న ఆ నిర్ణయం వెనుక తన ప్రయోజనం కంటే సమాజాన్ని బాగు చేయాలనుకున్న తపనే కనిపిస్తుంది. సెప్టెంబరు 25న ఆమె వర్ధంతి.

రుక్మాబాయి పుట్టేనాటికి ఆమె తల్లి వయసు 15 ఏళ్లు. 1864 జయంతి బాయి, జనార్ధన్ పాండురంగ్ దంపతులకు ఆమె జన్మించింది. రుక్మాకి రెండేళ్లు వచ్చేసరికి తండ్రి చనిపోయాడు. ఆమెకి 8 ఏళ్లప్పుడు తల్లి జయంతిని ప్రముఖ వైద్యుడూ, వృక్ష శాస్త్రవేత్త, సంఘసంస్కర్త అయిన డా. సఖరాం అర్జున్ రెండో వివాహం చేసుకున్నారు. వితంతు వివాహం ద్వారా గొప్ప మార్పుని స్వాగతించిన సఖరాం, జయంతి బిడ్డ అయిన రుక్మాని బాల్య వివాహం నుంచి తప్పించలేకపోయారు.

రుక్మాకి 11 ఏళ్లువచ్చేసరికి తనకంటే 8 ఏళ్లు పెద్దవాడైన దాదాజీ భికాజీతో వివాహం చేశారు. యుక్తవయసు వచ్చిన తరువాతే అత్తింటికి వెళ్లేలా ఒప్పందం పెట్టుకున్నారు. సవితి తండ్రి సఖరాం చొరవతో రుక్మా చదువులో రాణించింది. కానీ, భికాజీ చెడు సావాసాలకు అలవాటు పడ్డాడు. రజస్వల అయిన రుక్మాని కాపురానికి పంపమని ఒత్తిడి చేశాడు. కానీ రుక్మా ససేమిరా అంది. ఆ ధిక్కరణ అప్పట్లో పెద్ద విప్లవం. భర్త ఆజ్ఞాపిస్తే భార్య కాదనడం బరితెగించడం. ఈ ధోరణిని నిరసిస్తూ భికాజీ కోర్టు ద్వారా భార్యని లొంగదీసుకోవాలిని చూశాడు. అయినా రుక్మా భయపడలేదు.

1885లో రుక్మా వర్సెస్ భికాజీ కేసు బొంబాయి హైకోర్టుకి వచ్చింది. ఆమె భర్తతో ఇంటికి వెళ్లాలని, లేనిపక్షంలో జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వచ్చింది. అప్పుడు తాను 'జైలుకైనా వెళతా కానీ, భికాజీతో వెళ్లే ప్రసక్తి లేద'ని రుక్మా గట్టిగా నిలబడింది. ఆ రోజుల్లో ఆ నిర్ణయం తీసుకోవాలంటే ఎంతో ధైర్యం ఉండాలి. మహిళలు కన్నెత్తి చూడడానికి, పన్నెత్తి మాట్లాడానికి వీలు కాని ఆ సమాజంలో రుక్మా తీసుకున్న నిర్ణయం పత్రికల్లో పతాక శీర్షికన అచ్చయ్యింది. సంస్కర్తలు రుక్మా వైపు నిలబడ్డారు. సనాతన వాదులు తమ వాదనలతో రుక్మాని భయంకరంగా నిందించారు. 'చదువుకున్నందుకే రుక్మా ఇలా మాట్లాడుతోంది. అందుకే ఆడపిల్లలకు చదువు వద్దనేది' అని నీచమైన వాదనలు ముందుకు తెచ్చారు.

హిందూ వివాహచట్టం, బ్రిటీష్ లా అంటూ రుక్మా విడాకుల కేసు కొన్నేళ్లపాటు కోర్టు గదుల్లో నలిగింది. రుక్మాని దారికి తెచ్చుకోవడానికి భికాజీ ఎన్నో ఎత్తుగడలు వేశాడు తన ఆత్మవిశ్వాసం దెబ్బతినేలా అడుగడుగునా ఎన్నో ప్రతిబంధకాలు సృష్టించాడు. అప్పుడే రుక్మా ఓ సంచలన నిర్ణయం తీసుకుంది. బ్రిటన్ రాణి క్వీన్ విక్టోరియాకి తన పరిస్థితిని తెలియజేస్తూ సుదీర్ఘ లేఖ రాసింది. దేశంలో ఆడపిల్లల పట్ల సమాజం వ్యవహరిస్తున్న తీరుని ఆ లేఖలో ఎండగట్టింది.

బాల్యవివాహాలు అమ్మాయిల శరీరాలని, మనసులని ఎంతలా ఛిద్రం చేస్తున్నాయో సోదాహరణంగా వివరించింది. ఆడపిల్లల భవిష్యత్తుకి, విద్యకి ఆ వివాహాలు ఎంత ప్రతిబంధకంగా నిలుస్తున్నాయో చెప్పింది. రుక్మా చేసిన ఈ సాహసం, ఆ తరువాత ఆమె ఒక్కత్తెకే కాదు, ఎందరో ఆడపిల్లల జీవితాల్లో మార్పుకు నాంది పలికింది. రుక్మా కేసు కోర్టులో ఉన్నప్పుడు 'ఎ హిందూ గర్ల్' పేరుతో ప్రముఖ వార్తా పత్రికలో ఆమె ఉత్తరాలు రాసింది. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేంత శక్తివంతంగా వాటిని సిద్ధం చేసింది. ఆమె ప్రస్తావించిన రెండు, మూడు వాక్యాలను చదివితే ఆనాటి ఆడపిల్లల దుర్భర పరిస్థితులు అర్థమవుతాయి. 'ఈ వివాహాలతో మేము చదువు విలువ తెలుసుకునే సమయానికి బడి మానేస్తున్నాం. పద్నాలుగో ఏడు రాకముందే తల్లులం అవుతున్నాం. చదువుకోవాలన్న తపన ఉన్న ఎంతోమంది ఆడపిల్లలని ఈ సాంప్రదాయం జీవచ్ఛవాలుగా చేస్తోంది. అలాంటి ఎందరో ఆడపిల్లల్లో నేను ఒకదాన్ని. ఈ దురాచారం నా జీవితంలోని అన్ని సంతోషాలని సర్వనాశనం చేసింది. ఇంకా ఇది నా జీవితంలో అన్నింటి కంటే ముఖ్యమనుకున్న విద్యని దూరం చేసేందుకు ప్రయత్నించింది. కాబట్టి పెళ్లి చేసుకునే ఆడపిల్లల కనీస వయసుని పెంచమ'ని ఆ లేఖల్లో సూచించింది. ఈ వ్యాఖ్యలు సమాజంలో పెద్ద చర్చకి తెరతీశాయి.

1891లో 'ఏజ్ ఆఫ్ కన్సెంట్' చట్టం వచ్చేందుకు రుక్మా కేసు దారితీసింది. వివాహం చేసుకునే అమ్మాయి కనీస వయసుని పెంచుతూ ఆ చట్టం తెచ్చారు. ఇది రుక్మా సాధించిన అసామాన్య విజయం. ఎందరో ఆడపిల్లలకు గొప్ప వరంగా మారిన అవకాశం. రుక్మా గురించి ఇక్కడివరకే తెలుసుకుంటే సరిపోదు. ఆ తరువాత ఆమె సాగించిన జీవితం కూడా ఎంతో ఆదర్శప్రాయం. విద్యలో రాణించిన రుక్మా వైద్య విద్య అభ్యసించేందుకు లండన్ వెళ్లింది. 1893లో డాక్టర్‌గా భారత్‌లో తన ప్రయాణం మొదలుపెట్టింది. దశాబ్దాలపాటు వైద్య సేవలు అందించింది. రిటైర్డ్ అయ్యేనాటికి సూరత్ మహిళా ఆస్పత్రికి చీఫ్ మెడికల్ ఆఫీసర్ బాధ్యతలు నిర్వర్తించింది. మహిళలు నాలుగ్గోడల మధ్య నలిగిపోయే మర మనుషులు కాదని, సైన్స్, వైద్య ప్రపంచంలో నిర్విరామంగా సేవలు అందించే సత్తా కలవారిని నిరూపించిన తొలితరం మహిళా వైద్యుల్లో ఒకరిగా రుక్మాని ఈ చరిత్ర గుర్తుంచు కోవాలి. రుక్మా ధిక్కారం.. సమాజాన్ని ముందుకు నడిపించిన గొప్ప మార్పు. ముంబయి కోర్టు నుంచి లండన్ రాణి టేబుల్ వరకు తీసుకెళ్లిన సాహసం.

మల్కాజిగిరి 4 MALKAJGIRI Volume : 3 Issue No. 179 తెలంగాణ దిశ WEDNESDAY, JANUARY, 7, 2026 బుధవారం, జనవరి 07, 2026

# ఇంట్లోనే సముద్ర స్నానం



ఏడాదికి ఒక్కసారైనా సముద్ర స్నానం చేయాలని పెద్దలు అంటుంటారు. శాస్త్రపరంగా ఎలా ఉన్నా.. సైన్స్ పరంగా మాత్రం సాగర స్నానంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, సముద్ర స్నానం వీలుకానివాళ్లు.. ఇంట్లో నీటిలోనే కొద్దిగా ఉప్పును కలుపుకోవాలని సలహా ఇస్తున్నారు. 'ఉ ప్పునీటి' స్నానం.. ఆరోగ్యానికి అనేక విధాలుగా మంచిదని అంటున్నారు. జోర్డాన్ సరిహద్దులో ఉండే డెడ్‌సీ (మృత సముద్రం) సందర్శనకు ఏటా లక్షలమంది పర్యాటకులు తరలివస్తుంటారు. లవణీయత (ఉప్పుశాతం) అత్యధికంగా ఉండే సముద్రపు నీటితో స్నానం చేస్తే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అనేక పరిశోధనల్లోనూ తేలింది. మరి.. ఇలాంటి ప్రయోజనాలే ఇంట్లోనే పొందాలంటే.. నీటిలో కొద్దిగా ఉప్పు కలుపుకొంటే చాలు. మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో నిండి ఉండే ఉప్పు.. శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మంపై ఉండే మృతకణాలు పూర్తిగా తొలగిపోతాయి. వేసవిలో చెమట అధికంగా పడుతుంది. దీనివల్ల రింగ్‌వార్మ్, దురద లాంటి చర్మ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఉప్పు నీటితో స్నానం.. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉప్పులో ఉండే యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మాన్ని మరింత ప్రకాశవంతంగా మారుస్తాయి. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పుల నుంచి ఉప్పునీటి స్నానం ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే.. వాపులు కూడా తగ్గుతాయి. ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పును కలిపేస్తే.. అలసట, ఒత్తిడి దూరం అవుతుంది. శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఉప్పునీటి స్నానం సాయపడుతుంది.

# స్లిమ్‌గా.. స్టైలిష్‌గా..

ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్కస్టైలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా! ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు. ఇక ఇతర స్పెసిఫికేషన్స్



విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్ బరువు 163 గ్రాములు. ఫ్లాట్-ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ.79,999.



# పీసీవోఎస్ ఉన్న మహిళలు తప్పనిసరిగా పాటించాల్సిన డైట్..

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్).. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మహిళలు ప్రస్తుతం ఈ వ్యాధితో బాధపడుతున్నారు. పీసీవోఎస్ వచ్చిన మహిళల్లో రుతుక్రమం సరిగ్గా ఉండదు. శరీరంలో ఆండ్రోజన్ స్థాయిలు పెరిగిపోతాయి. సంతాన లోపం సమస్య ఏర్పడుతుంది. అధికంగా బరువు పెరుగుతారు. మొటిమలు ఏర్పడుతాయి. ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 మంది మహిళల్లో ఒకరు పీసీవోఎస్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్య వచ్చిన వారు కచ్చితంగా డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పీసీవోఎస్‌ను తగ్గించుకునేందుకు జీవన విధానం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రధానంగా తీసుకునే ఆహారంలో అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది.


**ఒత్తిడిని తగ్గించుకోవాలి..:** పీసీవోఎస్ ఉన్న మహిళలు శారీరక శ్రమ జరిగేలా చూసుకోవాలి. అలా లేకపోతే రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ అయినా చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. అందుకు గాను యోగా, ధ్యానం ఎంతగానో సహాయం చేస్తాయి. పచ్చని ప్రకృతిలో రోజూ కాసేపు గడపడం, పుస్తకాలు చదవడం, మనస్సుకు నచ్చిన సంగీతాన్ని వినడం వల్ల కూడా ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి.

అలాగే రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించాలి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. కనుక రోజుకు తప్పనిసరిగా 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. అలాగే డాక్టర్ సూచన మేరకు ఐనోసిటోల్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ డి సప్లిమెంట్లను వాడాలి. ఇవి ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూస్తాయి. అలాగే హార్మోన్లు సమతుల్యంలో ఉండేలా చేస్తాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం పీసీవోఎస్ వచ్చిన మహిళలు అందరికీ కూడా ఒకేలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం ఉండదు. మహిళను బట్టి, ఆమె ఆరోగ్య పరిస్థితులను బట్టి భిన్న రకాల మందులను వాడాల్సి ఉంటుంది.

**ఈ ఆహారాలను తినాలి..:** సరైన ఆహారం తీసుకుంటూ డైట్ పాటిస్తే షుగర్ లెవల్స్‌ను పెరగకుండా చూసుకోవచ్చు. శరీరంలో వాపులు కూడా తగ్గుతాయి. హార్మోన్లు సమతుల్యంలో ఉంటాయి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో ఇన్సులిన్ నిరోధకత సహజంగానే చాలా మందిలో అధికంగా ఉంటుంది. అందువల్ల ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను షుగర్ తక్కువగా ఉండే ఆహారాలను, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తినాలి. తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ ఉండే ఆహారాలను తినాలి. ఓట్స్, కినోవా, బ్రౌన్ రైస్‌ను తినాలి. రీఫైన్ చేయబడిన ఆహారాలను తినడం మానేయాలి. దీంతో ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకోవచ్చు. అధిక బరువు తగ్గుతారు. డయాబెటిస్ రాకుండా ఉంటుంది. పీసీవోఎస్ సమస్య నుంచి బయట పడవచ్చు.

**ప్రోటీన్లు ముఖ్యం..:** ప్రోటీన్లు ఎక్కువగా ఉండే కోడిగుడ్లు, తోఫు, పప్పు దినుసులను, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే అవకాడో, నట్స్, సీడ్స్, ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే పీసీవోఎస్ ఉన్న మహిళలకు మేలు జరుగుతుంది. చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తినడం మానేయాలి. ఖర్జూరాలను తినవచ్చు. పాలకూర,పియర్స్ పండ్లు, నారింజ వంటి వాటిని తింటుండాలి. పాలు, పాలఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఇలా ఆహారంలో పలు మార్పులుచేసుకుంటూ రోజూ వ్యాయామం చేస్తూ అన్ని జాగ్రత్తలను పాటించడంతోపాటు డాక్టర్లు ఇచ్చినమందులను క్రమం తప్పకుండా వాడుతుంటే పీసీవోఎస్ సమస్య నుంచి మహిళలు సులభంగా బయట పడతారు. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

# అన్ని రోగాలకూ ఒకటే ఫార్ములా!



ఉద్యోగ లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు.. సగటు జీవిపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. దీర్ఘకాలంలో నిద్రలేమి, గుండె సంబంధ రోగాలతోపాటు ఇతర అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికే కొవిడ్ మహమ్మారి వల్ల ఊపిరితిత్తులు ఉక్కిరిబిక్కిరయ్యాయి. ఫలితంగా, చాలామందిని శ్వాస, ఉదర సంబంధ సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఈ సమస్యలన్నిటికీ '4 %- 7 -% 8 బ్రీతింగ్ టెక్నిక్'తో చెక్ పెట్టేయొచ్చని నిపుణులు చెబుతున్నారు.

**ఇలా చేస్తే చాలు..:** ఈ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం చాలా సులభం. ముందుగా నాలుగు సెకన్ల పాటు ముక్కు ద్వారా శ్వాసను లోపలికి పీల్చుకోవాలి. ఆ తరువాత ఏడు సెకన్ల పాటు శ్వాసను నిలిపివేయాలి. ఆ తరువాత 8 సెకన్ల పాటు శ్వాసను మెల్లగా బయటికి వదలాలి. ఇలా.. రెండు నుంచి నాలుగు సార్లు రిపీట్ చేస్తే సరిపోతుంది.

**ఎన్నో లాభాలు..:** 4-7-8 బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ టెక్నిక్‌ను ఫాలో అవ్వడం ద్వారా శ్వాసపై ధ్యాస పెరుగుతుంది. దాంతో, ఆలోచనలు అదుపులో ఉండి.. మానసిక ఒత్తిడి దూరం అవుతుంది. ప్రతిరోజూ ఐదు నిమిషాలపాటు ఈ ఫార్ములాను ఫాలో అయితే.. మనసు ప్రశాంతంగా మారుతుంది. ఈ విషయం.. బ్రెయిన్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైంది. శరీరంలో కార్టిసాల్ స్థాయులను తగ్గించడంలో '4-7-8 ఫార్ములా' సాయపడుతుంది. ఫలితంగా, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిద్రలేమి దూరం అవుతుంది. ఈ ఫార్ములాతో శరీరం పూర్తిగా రిలాక్సయి.. నిద్ర నాణ్యత పెరుగుతుంది. బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తాయని అనేక ఫిజియోలాజికల్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. అందులోనూ '4-7-8 ఫార్ములా' హృదయ స్పందనలను కంట్రోల్‌లో ఉంచుతుంది. రక్తపోటును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫలితంగా, హృద్రోగ సమస్యలను దూరం చేస్తుంది. '4-7-8 ఫార్ములా'ను రెగ్యులర్‌గా ఫాలో అయ్యేవారిలో ఆక్సిజన్ స్థాయులు పెరుగుతాయి. దీంతో ఊపిరితిత్తులపై భారం తగ్గి.. శ్వాసకోశ సమస్యలూ తగ్గుముఖం పడుతాయి.ఎప్పుడూ ఆందోళనగా ఉంటున్నారా? అయితే, '4-7-8 ఫార్ములా'ను ప్రయత్నించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఎక్సర్‌సైజ్ శ్వాసను నియంత్రించడంతోపాటు ఆందోళన లక్షణాలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

## ఈ ప్రయోజనాల గురించి తెలిస్తే..

# రెడ్ రైస్‌ను తినడం వెంటనే మొదలు పెడతారు..!

దక్షిణ భారతదేశంతోపాటు ఆసియాలోని అనేక దేశాలకు అన్నమే ప్రధాన ఆహారంగా మారిందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే బియ్యంతో అనేక రకాల వంటకాలను కూడా చేసి తింటుంటారు. అయితే ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా తెల్ల బియ్యం తినకూడదని, బ్రౌన్ రైస్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే బ్రౌన్ రైస్ మాత్రమే కాకుండా మరో రైస్ వెరైటీ కూడా ప్రస్తుతం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అదే రెడ్ రైస్. ఇది మదురు ఎరుపు రంగులో ఉంటుంది. చూసేందుకు అంతగా ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ రైస్‌ను తింటే బోలెడు ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**అధిక బరువు తగ్గేందుకు..:** రెడ్ రైస్‌లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే రెడ్ రైస్‌కు ఆ రంగు వచ్చింది. ఆంథో సయనిన్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బెర్రీ పండ్లతోపాటు ఎరుపు రంగు ఆహారాల్లో అధికంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది.ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలాచేస్తుంది. ఈ ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగు తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారంపై నియంత్రణ ఏర్పడుతుంది. ఆహారం అధికంగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

**షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..:** ఇతర రైస్ వెరైటీలతో పోలిస్తే రెడ్ రైస్ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువ. ఈ అందువల్ల ఈ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ రైస్‌ను నిరభ్యంతరంగా తినవచ్చు.



పైగా ఈ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ రైస్ ఎంతో మేలు చేస్తుంది. రెడ్‌రైస్‌లో అధికంగా ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**వాపులు, నొప్పులు తగ్గేందుకు..:** రెడ్ రైస్‌లో అనేక మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ రైస్‌లో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రెడ్ రైస్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను బలంగా మారుస్తుంది. జింక్ కూడా ఈ రైస్‌లో అధికంగానే ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. రెడ్ రైస్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ రైస్‌ను తింటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా రెడ్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# డిగ్రీలో సగం..సీట్లు ఖాళీ



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** స్పెషల్ స్పాట్ అడ్మిషన్లతో డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 20తో ముగిసింది. డిగ్రీలో ప్రవేశాలు ముగిసినా సీట్లు మాత్రం పూర్తిస్థాయిలో నిండలేదు. ఎన్నడూలేనంతగా ఈ సారి సీట్లు మిగిలిపోయా యి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్, నాన్ దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) కాలేజీలు 967 ఉన్నాయి. వీటిలో4,38, 387 సీట్లు ఉంటే, ఇందులో స్పాట్ అడ్మిషన్లు మినహా 1,96,451సీట్లు భర్తీ అయ్యా యి.ఇంకా 2,41,936 సీట్లు నిండలేదు. స్పాట్ అడ్మిషన్లలో భర్తీ అయిన సీట్లు దాదా పు 5 వేల వరకు ఉంటాయి. అంటే ఇప్పటివరకు నిండిన మొత్తం సీట్లు 2,06,451 కాగా, ఇంకా మిగిలిన సీట్లు 2,31,936 ఉన్నాయి. ఇంత మొత్తంలో సీట్లు గతేడాది కూడా మిగల్లేదు. కానీ, సీట్ల పరంగా చూసుకుటే ఈ సారి అత్యధికంగా ఖాళీగా మిగలడం గమనార్హం. 2024-25 విద్యాసంవత్సరంలో మొత్తం 4,57,704 సీట్లకు 2.12 లక్షలు సీట్లు భర్తీకాగా, 2.45 లక్షల సీట్లు ఖాళీగా మిగిలాయి.టాప్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనే కాదు.. గురుకులాల్లోనూ ఈ సారి సీట్లు మిగిలాయి. తెలంగాణ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలు 79 ఉండగా, ఇందులో 23,614 సీట్లకు 11,257 సీట్లే భర్తీ అయ్యాయి. ఈ నెల 11 వరకు ఉన్న అధికారిక గణాంకాల ప్రకారం గురుకులాల్లో 12,357 సీట్లు మిగిలాయి. సోషల్ వె ల్ఫేర్ డిగ్రీ కాలేజీల్లో 8,080 సీట్లకు 2,897 సీట్లు మిగలగా, ట్రైబల్ వెల్ఫేర్‌లో 5,620 సీట్లలో ఇంకా 2,291 సీట్లు నిండలేదు.బీసీ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీల్లో 9,914 సీట్లకు 7,169 సీట్లు మిగిలాయి. ఇక దోస్త్ పరిధిలోలేని కాలేజీలు 58 ఉన్నాయి. వీటిలో 36,866 సీట్లకు 16,182 మాత్రమే నిండగా, 20,684 సీట్లు మిగిలాయి. ఇలా మొత్తంగా స్పాట్ అడ్మిషన్లలో సుమారు ఓ 5 వేల సీట్లు నిండాయనుకున్నా, మొత్తం 967 కాలేజీల్లో 4,38,387 సీట్లకు 2,06,451 సీట్లు నిండగా ఇంకా సీట్లు 2,31,936 భర్తీ కాలేదు.మొదటి నుంచీ డిగ్రీ కోర్సు ల్లో సీట్లు అత్యధికంగా మిగులుతున్నాయి. బీఎస్సీ, బీఏ, బీకామ్‌లలో ఒక్క బీకామ్ మినహాయిస్తే మిగతా కోర్సుల్లో విద్యార్థు లు చేరేందుకు ఇష్టపడటంలేదు. డిగ్రీ చేసినవారికి ఉపా ధి అవకాశాలు తక్కువగా ఉండ టం, ఇంటర్ తర్వాత ఇంజినీరింగ్, మెడిసిన్, ఇతరత్రా డిమాం డ్ ఉన్న కోర్సులవైపు విద్యార్థు లు మక్కువ చూపిస్తుండటం దీనికి ప్రధాన కారణం.ఈ క్రమంలోనే ఏటా డిగ్రీలో సీట్లు భారీగా మిగిలిపోతున్నాయి. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా డిగ్రీ సిలబస్‌ను ఎప్పటి కప్పుడు తెలంగాణ ఉన్నత విద్యామండలి మార్పులు చేర్పులు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయి లో సీట్లు నిండటంలేదు. ఇప్పటికే నాలుగైదు దఫాల్లో డిగ్రీ సీట్లు నింపినా రెండు లక్షల సీట్లే భర్తీ అయ్యాయి.

# పత్తి కొనుగోలుకు సీసీఐ యాప్



**అదిలాబాద్,తెలంగాణ దిశ :** రైతులు పత్తి అమ్ముకోవాలంటే మధ్యవర్తుల దోపిడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇలాంటివాటికి చెక్ పెట్టేందుకు సీసీఐ కొత్త యాప్ విధానం తీసుకొచ్చింది. 'కపాస్ కిసాన్' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ సీజన్ రైతులు పంట అమ్ముకునేదుకు తమ వివరాలు, పంట సాగుకు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేసి స్లాట్ బుక్ చేయాలి.ఇలా చేయడం ద్వారా సెంటర్ల వద్ద రైతుల రద్దీని కంట్రోల్ చేయడమే కాకుండా.. అక్రమాలను అడ్డుకోవచ్చని సీసీఐ అనుకుంటోంది. కపాస్ కిసాన్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత రైతు పేరు, జండర్, డేట్ ఆఫ్ బర్త్, క్యాస్ట్, అడ్రస్, ఆధార్, మె?బైల్ నంబర్, అడ్రస్‌తో రిజిస్టర్ అవ్వాలి. అనంతరం ఏ మార్కెట్‌లో పత్తి అమ్మాలనుకుంటున్నారో ఆ వివరాలు ఎంటర్ చేయాలి.అంతేకాదు భూమి సొంతమా, కౌలుదారా చెప్పాలి. పట్టాదారు పాస్ బుక్ నెంబర్, సర్వే నెంబర్, కౌలత రకం, రైతుకు ఉన్న మె?త్తం భూమి, పత్తి సాగు విస్తీర్ణం, పంట రకం లాంటి వివరాలు ఇవ్వాలి. రైతు ఆధార్ కార్డు, పాస్‌బుక్, రైతు ఫొటోను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. వీటన్నింటితో కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేయాలి. మార్కెట్, తేదీ, టైమ్‌లోనే రైతుకు సంబంధించిన పత్తి కొనుగోళ్లను అనుమతి ఇస్తారు. సెంటర్ల వద్ద రైతులు వెయిట్ చేయాల్సిన పరిస్థితి తప్పుతుంది. స్మార్ట్‌ఫోన్, వ్యవసాయ అధికారుల వద్ద స్లాట్ బుక్ చేసుకోవచ్చు.పారదర్శకంగా పత్తి సేకరణ, మధ్యవర్తులను అరికట్టడానికి, రైతుల భాగస్వామ్యాన్ని క్రమబద్ధీకరించడానికి సీసీఐ కపాస్ కిసాన్ యాప్‌ను తీసుకొచ్చింది. గతంలో వ్యాపారులు రైతుల నుండి తక్కువ ధరలకు పత్తిని కొనుగోలు చేసి, తరువాత దానిని సీసీఐకి కనీస మద్దతు ధరకు విక్రయించారు. ఇప్పుడు కార్పొరేషన్ ఈ పద్ధతిని అరికట్టాలని యోచిస్తోందిమెదక్ జిల్లాలోని ఎంపిక చేసిన కొనుగోలు కేంద్రాలలో యాప్ ఆధారిత సేకరణను పైలట్ ప్రాతిపదికన ప్రవేశపెడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఈ సంవత్సరం 4.93 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా, సాగు చేశారు. సిద్దిపేటలో రైతులు 1.08 లక్షల ఎకరాల్లో, మెదక్‌లో కేవలం 35,000 ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు తెలుస్తోంది.

# ఏడుగురు సంతకాలు పెట్టేస్తున్నారే




**విజయవాడ,తెలంగాణ దిశ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు డబుల్ గేమ్ ఆడుతున్నారా? అధినేతకు ఒప్పించుకోలేక సతమతమవుతున్నారా? శాసనసభకు హాజరవుతున్నారా? హాజరైతే సభలో ఎందుకు కనిపించరు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. మంత్రి నారా లోకేష్ వైసీపీ ఎమ్మెల్యేల హాజరుపై మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ శపథం చేసిందని.. అప్పట్లో సభకు హాజరు కాలేదని.. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి శపథం చేశారని.. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సభకు వచ్చామని చెప్పి సంతకాలు పెడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. దీంతో కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు సంతకాలు పెట్టడం పై చర్చ ప్రారంభం అయింది. జగన్మోహన్ రెడ్డి మాత్రం తమకు ప్రతిపక్ష హోదా ఇచ్చేవరకు సభకు హాజరు కామంటున్నారు. ఈ నేపథ్యంలో లోకేష్ ప్రకటన పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. సంఖ్యా బలంగా ప్రతిపక్ష హోదాకు ఈ సంఖ్య సరిపోదు. అయితే తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు హాజరవుతానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెప్తున్నారు. అయితే ప్రతిపక్ష హోదా అనేది తాము ఇచ్చేది కాదని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. కోర్టుకు వెళ్లి తెచ్చుకోవాలని సూచిస్తున్నారు. ఇంకోవైపు వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం సభకు హాజరు కావాలని కోరుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆయన రాజకీయ కారణాలు చెప్పి వారికి చెక్ చెపుతున్నారు. ఇటువంటి తరుణంలో ఏం చేయాలో వైసీపీ ఎమ్మెల్యేలకు పాలు పోవడం లేదు. అందుకే వారు అసెంబ్లీకి వచ్చి సంతకాలు పెట్టి వెళ్ళిపోతున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి వారంతా కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారే. 11 మంది ఎమ్మెల్యేలు ఏడుగురు కొత్తగా శాసనసభకు ఎన్నికయ్యారు. ఆపై ఆర్థికంగా అంత శ్రీమంతులు కూడా కాదు. సభలో అడుగుపెట్టి అధ్యక్షా అనాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది. కానీ తమ అధినేత జగన్మోహన్ రెడ్డి మాత్రం తమను అదుపు చేస్తున్నారన్న బాధ వారిలో ఉంది. పోనీ కూటమి పార్టీలోకి జంప్ చేస్తామంటే అటు నుంచి ఆహ్వానాలు లేవు. అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు పాటిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం వారిలో ఉంది. ఇంకోవైపు జీతభత్యాలు సైతం కోల్పోతారు.

ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు పాటించలేక.. సభ లోపలికి వెళ్లలేక.. సంతకాలు పెట్టి వస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. వైసీపీ ఎమ్మెల్యేలు డబుల్ గేమ్ ఆడుతున్నట్లు కూడా స్పష్టం అవుతోంది. కానీ జగన్ మోహన్ రెడ్డి ఇవేవీ పట్టించుకోవడం లేదు.

ఒకసారి శాసనసభ అధికారులకు కానీ.. సిబ్బందిని కానీ సంప్రదిస్తే ఎంతమంది వైసీపీ నేతలు వచ్చి సంతకం పెడుతున్నారు అన్నది తేలిపోనుంది. కానీ జగన్మోహన్ రెడ్డి అంత సాహసం చేయడం లేదు. అలాగని తమ పార్టీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లి సంతకాలు పెడుతున్న విషయం ఆయనకు తెలియదు అని కూడా అనలేము.

# ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్యే!

**శ్రీకాకుళం,తెలంగాణ దిశ :** ఏపీలోకూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. మరో 15 ఏళ్ల పాటు కూటమి కొనసాగుతుందని అధినేతలు భావిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తుంటే అందుకు విరుద్ధంగా ఉంది. మూడు పార్టీల సమన్వయ లోపం స్పష్టమవుతోంది. ఏకంగా అసెంబ్లీ వేదికగా బిజెపి ఎమ్మెల్యే ఒకరు.. టిడిపి ఎమ్మెల్యే పై ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కుట్రలు చేస్తున్నారని.. వైసీపీ నేతలతో చేతులు కలిపారని.. వ్యతిరేక మీడియాలో కథనాలు రాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి వచ్చింది. కూటమి పార్టీల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అవుతోంది. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు.. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పై అసెంబ్లీ వేదికగా సంచలన ఆరోపణలు చేశారు.శ్రీకాకుళం జిల్లాలో పొత్తులో భాగంగా ఎచ్చెర్ల స్థానాన్ని బిజెపికి కేటాయించారు. ఆ పార్టీ అభ్యర్థిగా నడికుదుటి ఈశ్వరరావు పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగు పెట్టారు. అయితే ఎచ్చెర్ల నియోజకవర్గంలో క్వారీలు అధికంగా ఉంటాయి. ఈ తరుణంలో గత వైసీపీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున క్వారీలకు అనుమతులు ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా అప్పట్లో అనుమతులు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఆ మరుసటి రోజే ఓ క్వారీ తవ్వకాలకు సంబంధించి వైసీపీ నేతకు భూగర్భ గనుల శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారు. సదరు నేత క్వారీలో గ్రావెల్ తవ్వకాలకు సిద్ధపడగా స్థానికులు అడ్డుకున్నారు. అదే విషయంపై ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఆయన సైతం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. క్వారీకి ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వొద్దని సూచించారు. అప్పటినుంచి వివాదం నడుస్తూనే ఉందిఅయితే సదరు క్వారీ యాజమాన్యం నుంచి ఎచ్చర్ల ఎమ్మెల్యే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని.. ముడుపులు ఆశిస్తున్నారని.. ఇవ్వకపోవడం వల్లే ఎమ్మెల్యే వ్యతిరేకిస్తున్నారు అంటూ ప్రభుత్వ వ్యతిరేక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే సదరు క్వారీ యజమాని కి అనుకూలంగా ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యవహరిస్తున్నారు. భూగర్భ గనుల శాఖ అధికారులపై నేరుగా ఒత్తిడి చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ఎచ్చెర్ల నియోజకవర్గంలో రవికుమార్ ప్రమేయంపై విమర్శలు ఉన్నాయి. సదరు క్వారీ యజమాని వైసీపీ నేత అయినా.. రవికుమార్ మద్దతు తెలపడం పై మాత్రం కూటమి పార్టీల నేతల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. అయితే ఇటీవల వరుస కథనాలు రావడంతో ఎచ్చర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. సాటి కూటమి ఎమ్మెల్యే తనపై ఇలా వ్యవహరించడం పై ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారుప్రస్తుతం ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా నిన్న జీరో అవర్లో ఎచ్చర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు మాట్లాడారు. తన మనసులో ఉన్న బాధను వ్యక్తపరిచారు. నేరుగా కూన రవికుమార్ పేరు చెప్పకుండా పక్క నియోజకవర్గం ఎమ్మెల్యే అంటూ సంబోధిస్తూ.. ఆయన తనపై కుట్ర చేశారని.. లేనిపోని ఆరోపణలు చేయిస్తున్నారని.. వ్యతిరేక మీడియాలో కథనాలు రాయిస్తున్నారని.. తనకు ఏ సంబంధం లేదని.. దేవుడు పై ప్రమాణం చేస్తున్నాను అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# సాగర్ బాబు కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి

**పిడుగురాళ్ల,తెలంగాణ దిశ :** పిడుగురాళ్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి సాగరబాబు కుటుంబం బలైందని, అతని పోరాటానికి మద్దతుగా, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం అధికారులకు మెమోరాండం ఇవ్వడం జరిగింది.

పిడుగురాళ్ల తహసిల్దారు ఆఫీస్ వద్ద మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి వర్ల సాగర్ బాబుకి విద్యుత్ అధికారులు మోసం చేయడాన్ని నిరసిస్తూ గత 13 రోజుల నుండి నకరికల్లు మండలం చేజర్లలో నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్నాడని దానికి మద్దతుగా బుధవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ,

కారంపూడి మండలం పెదకోదమగుండ్ల గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం వెంకటేశ్వర స్వామి రథోత్సవం జరుగుతుంటే 11 కేవీ విద్యుత్ తీగలు అడ్డుగా ఉన్నయని వాటిని తొలగించాలని ప్రైవేటుగా కరెంటు పనులు చేసుకుని జీవిస్తున్నటువంటి సాగర్ బాబుని బలవంతంగా స్థంభంపై ఎక్కించి కరెంటు కనెక్షన్ ఆపకుండా ఉండడంతో షాక్ కొట్టి స్తంభం పై నుండి కిందపడి కాళ్ళు చేతులు కోల్పోయి వికలాంగుడిగా మారాడు అని అన్నారు. ఈ స్థితికి కారణమైన విద్యుత్ శాఖ లైన్మెన్ యం.

వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లైన్మెన్ పరబ్రహ్మాచారి, లైన్ ఇన్స్పెక్టర్, ఏఇ లపై చర్యలు తీసుకోవాలని వివిధ రకాల అధికారులకు తెలియజేసి, చివరకు బాధిత కుటుంబం తన అత్తమామల ఊరైన చేజర్లలో దీక్షలు చేస్తున్నారని, విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకొని దళితుడైన సాగర బాబుకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శీను, సిపిఐ మండల కార్యదర్శి బాలయ్య, ఎం సి పి ఐ జిల్లా కార్యదర్శి ఓర్సు కృష్ణ, అంబేద్కర్ ప్రచార సమితి అధ్యక్షుడు దేగల అబ్రహం, మాల మహానాడు గోదా బాల, కే కుమార్ ఆర్టి ఐ, పిడిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె. శ్రీనివాసరావు, పిడియం జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్వలి, ప్రసాదు, మాల మహానాడు మహిళా నాయకురాలు చిట్టిమల్ల మేరీ, జి కీర్తన, ఎస్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం

**- అపోలో ఫార్మసీలు నమ్మకానికి, సేవకు ప్రతీకలు**

**- వరల్డ్ ఫార్మసిస్టుల దినోత్సవంలో విసి డా. వినోద్ భట్**

**చిత్తూరు,తెలంగాణ దిశ :** ఆరోగ్య రంగంలో విశేష కృషికి అంకితం అయిన ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం ? 2025ను అపోలో విశ్వవిద్యాలయం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా హాజరై ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రాజ్వలనతో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. వినోద్ భట్ మాట్లాడుతూ... ఔషధ నిపుణులు ఆరోగ్య రంగంలో కీలక భాగస్వాములు. రోగుల ఆరోగ్య సంరక్షణ, మందుల సురక్షిత వినియోగం, నాణ్యత మరి యు సరైన సూచనల విషయంలో వారి పాత్ర అపారమైనది. కోవిడ్ సమయంలో ఫార్మసిస్టుల సేవలు సమాజంలో విశేష గుర్తిం పు పొందాయి. ఫార్మసిస్టులు కేవలం మందులు ఇవ్వడమే కాదు, ప్రజల్లో మందుల వినియోగంపై అవగాహన కల్పించడం, దుష్ప్రభావాలను నివారించడం కూడా వారి బాధ్యత అని పేర్కొన్నారు. అపోలో ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మసీ నెట్‌వర్క్‌ను నడుపుతోంది. దేశవ్యాప్తంగా 6,500 మందుల ఔట్‌లెట్లు ఉన్నాయి. ప్రపంచంలోని 12 అగ్రగణ్య ఫార్మసీలలో అపోలో ఒకటి. ఆన్‌లైన్ మెడిసిన్ సేవలలో కూడా అపోలో ముందున్నది. పేషంట్ల ఆరోగ్య పరిస్థితిని ఫోన్ ద్వారా తెలుసుకోవడం, అపోలో ఫార్మసీ సేవల అత్యంత విశ్వసనీయతకు నిదర్శనమని భట్ అన్నారు. ఈ సందర్భంలో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ (ఎఖూ) డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. 'ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవం మనకు ఫార్మసీ రంగంలోని బాధ్యతలను గుర్తు చేయిస్తుంది. ఫార్మసిస్టులు కేవలం మందులు ఇస్తే సరిపోదు, ప్రజలకు మందుల వినియోగం, భద్రత, ఆరోగ్య పరిరక్షణలో అవగాహన కల్పించడం ముఖ్యం. కోవిడ్ సమయంలో ఫార్మసిస్టుల సేవలు స్ఫూర్తిదాయకం' అని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు

ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించే వీడియో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సృజనాత్మక స్కిట్ ప్రదర్శన ద్వారా ఫార్మసీ రంగంలో అవగాహన, భద్రతా ప్రాధాన్యత గురించి స్పష్టమైన సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో గౌరవ అతిథి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, డీన్లు డాక్టర్ రామయ్య ఇటుమల్ల, డాక్టర్ జగదీషన్, ఎఐఎంఎస్ఆర్ ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ సచ్చితానంద ఆడిగ, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రీనివాసరెడ్డి, అలయిడ్ హెల్త్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ సుచరిత పి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజశేఖర్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన సర్వీసుల మంజూరు వేగవంతం చేయండి...

## సీఎండీ ముషారఫ్ ఫరూఖి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** నూతన సర్వీస్ కనెక్షన్ల కోసం పెండింగ్ లో వున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, దీని కోసం రేపు (శనివారం) ఇస్తున్న లైన్ క్లియరెన్స్ లను సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, విద్యుత్ అధికారులను ఆదేశించారు.

చీఫ్ ఇంజినీర్, సూపరింటెండింగ్ ఇంజినీర్లతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో నూతన సర్వీసులు, టైటిల్ ట్రాన్స్ ఫర్, సోలార్ నెట్ మీటరింగ్, పీఎం సూర్య ఘర్ పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 593 ఎల్టీఎం ఓ (అపార్ట్మెంట్/ లే అవుట్) దరఖాస్తులు డిపార్ట్మెంట్ వద్ద పెండింగ్ లో వున్నాయి. వాటిని వెంటనే రిలీజ్ చేయాలని ఆదేశించారు. గతం లో నూతన ఎల్టీఎం సర్వీసుల ఛార్జింగ్ కోసం ఫీడర్ ను నిలిపివేసేవారని, దాని వలన సరఫరా లో ఇబ్బందులు ఏర్పడేవన్నారు. నూతన సర్వీసుల ఛార్జింగ్ కోసం ఎప్పుడు పడితే అప్పుడు సరఫరా నిలిపివేయకుండా ఉండేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టినట్టు సీఎండీ తెలిపారు. దీని ప్రకారం, ఎల్టీఎం కనెక్షన్లు ఛార్జ్ చేసేందుకు గాను శనివారం లైన్ క్లియరెన్స్ ఇవ్వనున్నామని సీఎండీ తెలిపారు. సంబంధిత అధికారులు ముందుగా లైన్ క్లియరెన్స్ షెడ్యూల్ ను రూపొందించి , ఏ ప్రాంతంలో ఎంత సేపు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారో ఆ ప్రభావిత ఫీడర్ల పరిధిలోని వినియోగదారులకు తెలియజేయాలని సీఎండీ ఆదేశించారు.ఎల్సీఅ సమయంలో చెట్ల కొమ్మలు కొట్టేయడం, డీటీఆర్‌ల వద్ద ఏబీ స్విచ్ ల మరమ్మతులు సైతం చేపట్టాలని సీఎండీ తెలిపారు.సంస్థ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ప్రతి మంగళవారం,సర్కిళ్ల వారీగా అత్యధికంగా సరఫరా ఫిర్యాదులు నమోదయ్యే ప్రాంతాల్లో పర్యటనలు చేస్తూ ఎల్టీ నెట్వర్క్ ను తనిఖీ లు చేయడం, స్థానిక ప్రజలతో మాట్లాడుతూ సంస్థ పనితీరుని అడిగి తెలుసుకుంటున్నారు. దానిలో భాగంగా ఈ రోజు పాత బస్తీలోని హుస్సేనీ ఆలం, మొగల్ పురా పరిధిలోని బేహరుపియా బస్తీ, గొల్ల ఖిడికి బస్తీలోని చిన్న చిన్న గల్లీల్లో బైక్ మీద తిరుగుతూ నెట్వర్క్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ డా. నరసింహులు, మెట్రో జోన్ చీఫ్ ఇంజినీర్ శ్రీ ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నెయ్యితో యవ్వనం!



నెయ్యి.. ఆహారానికే కాదు, అందానికీ మెరుగులు అద్దుతుంది. ముఖ్యంగా.. చర్మ సంరక్షణలో దివ్యంగా పనిచేస్తుంది. నిత్యం యవ్వనంగా కనిపించేందుకు సాయపడుతుంది. ప్రతిరోజూ భోజనానికి ముందు ఒక చెంచా నెయ్యి తీసుకుంటే.. చర్మంలో అద్భుతమైన మార్పు కనిపిస్తుంది.చర్మం యవ్వనంగా కనిపించాలని, ముడతలు తగ్గించుకోవాలని.. యాంటి ఏజింగ్ ఉత్పత్తులకు వేలకు వేలు ఖర్చు చేస్తుంటారు. కానీ, నెయ్యి.. సహజంగానే కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. యాంటి ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే నెయ్యి.. శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. దీర్ఘకాలంలో చర్మాన్ని మెరుగుపరుస్తుంది. ఎలాంటి సింథటిక్ ఉత్పత్తులను ఉపయోగించకుండానే.. చర్మాన్ని యవ్వనంగా, దృఢంగా, కాంతిమంతంగా మార్చేస్తుంది.చలికాలంలో చర్మం పొడిబారకుండా.. ముఖం, పెదవులకు నెయ్యి రాసుకోవడం తాతమ్మల కాలం నుంచే ఉన్నది. చర్మాన్ని తేమగా ఉంచడంలో నెయ్యి సాయపడుతుంది. ఇది చర్మ పొరల్లోకి చొచ్చుకుపోయి.. లోపలి నుంచి పునరుజ్జీవ శక్తిని అందిస్తుంది. సహజ మాయిశ్చరైజర్‌లా పనిచేసి.. చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. నెయ్యిలో లభించే విటమిన్ డి.. కొత్త కణాల పెరుగుదలకు తోడ్పడుతుంది. చర్మం ఎల్లవేళలా యవ్వనంగా కనిపించేలా చూస్తుంది. నెయ్యిలో ఉండే యాంటి ఆక్సిడెంట్లు, ఫ్యాటీ యాసిడ్స్.. కళ్ల కింద నల్లని వలయాలను దూరం చేస్తాయి. ముఖ వర్చస్సును పెంచుతాయి. నెయ్యిలోని యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు.. చర్మ సమస్యలను దూరం చేస్తాయి. చర్మం ఎర్రబడటం, దురద, మంటను నివారించడంలో.. నెయ్యిలో ఉండే బ్యూట్రిక్ యాసిడ్ సమర్థంగా పనిచేస్తుంది.

# పిల్లల స్కూల్లోనే అమ్మలకూ పాఠాలు..



ఒక్కోసారి చిన్న చిన్న ప్రయత్నాలే గొప్ప స్ఫూర్తిని ఇస్తాయి. కేరళ పాలక్కడ్‌లోని ఓ బధిర ప్రభుత్వ పాఠశాలలో ఈ ఏడాది తీసుకున్న ఓ వినూత్న నిర్ణయం ఆ బడి పిల్లలనే కాక, వారి తల్లులకు కూడా గొప్ప ప్రోత్సాహంగా నిలిచింది.

ఒట్టపాలెం బధిర ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో వివిధ తరగతులకు చెందిన 50 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ ఏడాది ఈ పిల్లలు ధరించిన యూనిఫామ్స్ వాళ్ల తల్లులే కుట్టేలా పాఠశాల యాజమాన్యం వీలు కల్పించింది. 'ధనిమా ప్రొడక్షన్ సెంటర్' పేరుతో స్కూల్లో చిన్న టైలరింగ్ యూనిట్‌ని నెలకొల్పారు. దీనిద్వారా విద్యార్థులతో పాటు వారి తల్లులు కూడా సాధికారత సాధించేలా చేశారు. ఈ అంశంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మినికుమారి ఇలా చెప్పారు.

'మా స్కూలు విద్యార్థులు వారికున్న ప్రత్యేక అవసరాల దృష్ట్యా ఎకడమిక్ అంశాలపై, భాషలపై, జీవన నైపుణ్యాలపై పట్టు సాధించేందుకు ఎక్కువ సమయం తీసుకుంటారు. అయినా సరే ఇప్పటివరకు ఇక్కడ విద్యనభ్యసించి వెళ్లిన వారిలో చాలామంది ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉపాధి పొందారు. అయితే ఈ ఏడాది మేము ఇంకా అదనపు ప్రయోజనాలు ఈ పిల్లలకి కల్పించాలని అనుకున్నాం. అందులో భాగంగానే టైలరింగ్ యూనిట్ స్థాపించాం. ఆ తరువాత ఇందులో విద్యార్థుల తల్లులను కూడా భాగస్వామ్యం చెయ్యాలని ఆశించాం. ఇప్పుడు మా లక్ష్యం నెరవేరింది. తల్లులు, పిల్లలు ఒకేచోట జీవితనైపుణ్యాలను నేర్చుకుంటున్నారు' అని మినికుమారి నవ్వుతూ చెప్పారు.

టైలరింగ్ యూనిట్ నిర్వాహకురాలు సుజితా మాట్లాడుతూ, 'ఇక్కడ దుస్తులు కుట్టడం నేర్చుకున్న విద్యార్థినుల తల్లులతోనే వారి పిల్లలకు యూనిఫామ్‌లు కుట్టించడం మా ప్రయత్నంలో సాధించిన మొదటి విజయం. ఇప్పుడు ఈ కుట్టు మిషన్ కేంద్రంలో ఆరుగురు తల్లులు పూర్తికాలం పనిచేస్తున్నారు. వీరిలో మొదటిసారి సూది, దారం పట్టుకున్న వారు కూడా ఉన్నారు. అరకొరా పనులు చేసి ఇళ్ల దగ్గర సంపాదించే సొమ్ము కన్నా ఇక్కడ దుస్తులు కుట్టడం వల్ల ఎక్కువ సంపాదించేలా కూడా మేం చర్యలు తీసుకున్నాం' అని ఆమె చెప్పారు.

శిక్షణా కేంద్రంలో పనిచేస్తున్న సలీనా తన అనుభవాలను ఇలా చెప్పారు. 'ఇక్కడ మాకు యూనిఫామ్‌లతో పాటు, క్లాత్ బ్యాగ్‌లు, పర్సులు, పేపర్ ఫైల్స్, హ్యాండీక్రాఫ్ట్స్, ఫ్యాన్సీ ఐటమ్స్ వంటి వాటి తయారీలో కూడా శిక్షణ ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలు కూడా మాకు చేదోడుగా నిలుస్తాయని ఆశిస్తున్నాం' అంటున్న సలీనా, 8వ తరగతి చదువుతున్న మహ్మద్ మున్నావర్ తల్లి. ప్రతిరోజూ ఇంటి నుండి 70 కిలోమీటర్ల దూరం ప్రయాణించి మరీ ఆమె ఇక్కడికి చేరుకుంటుంది. కొడుకుతో కలిసి స్కూలుకు రావడం, వెళ్లడం ఇప్పుడు ఆమె దినచర్యగా మారిపోయింది.

ఈ ప్రత్యేక అవసరాలు గల స్కూలు నిర్వహణపై కేరళ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన ప్రత్యేక శ్రద్ధ ఎంత గొప్పగా ఉందో, ఆ బడిలో ఉన్న ఈ సౌకర్యాలే చెబుతాయి.

మున్వార్ లాంటి పిల్లల చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉండేందుకు స్కూలు క్యాంపస్‌లో ఆడియాలజీ ల్యాబ్, స్పీచ్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, ఇంటరాక్టివ్ స్పీచ్ ప్యానెల్, కంప్యూటర్ ల్యాబ్, పిల్లల పార్కు, ఆటస్థలం, హాస్టల్ వంటి సౌకర్యాలన్నీ ఈ స్కూల్లో ఉన్నాయి. ఇంకా కూరగాయలు పండించే స్థలం కూడా ఉంది. కళలు, క్రీడలు, సైన్స్ సబ్జెక్టులు బోధించే అంకితభావం గల టీచర్లు ఉన్నారు. ప్రతి ఐదుగురు విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారు.

ప్రత్యేక స్కూళ్లపై కేరళ రాష్ట్రం పెట్టిన ఈ శ్రద్ధ, ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా ఉంది. అలాగే ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో పాటు వారి తల్లుల పట్ల కూడా ఇంత ప్రత్యేక శ్రద్ధ పెట్టిన ఈ స్కూలు నిర్వాహకులను కూడా ప్రశంసించకుండా ఉండలేం.

## గాజాలో కరువు రక్కసి బారిన చిన్నారులు !

-పోషకాహార లోపంతో కృంగి కృశిస్తున్న బాలలు


-90మంది పిల్లలతో సహా 159మంది మృతి



గాజా : గాజాలో గత 24గంటల్లో ఇజ్రాయిల్ దాడుల్లో 111మంది పాలస్తీనియన్లు మరణించారు. 820మందికిపైగా గాయపడ్డారు. వీరిలో 91మంది ఆహార పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన దాడుల్లో మరణించిన వారేనని ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. గురువారం ఆకలి దప్పులతో ఇద్దరు పిల్లలు మరణించారని వైద్య వర్గాలు తెలిపాయి.దీంతో ఇప్పటివరకుకరువుకాటకాలతో మరణించిన వారి సంఖ్య 159కి చేరింది. వీరిలో 90మంది పిల్లలే వున్నారు. గాజాలో కొత్తగా జన్మిస్తున్న పిల్లలందరూ తక్కువ బరువుతో వుంటు న్నారని, పోషకాహార లోపంవల్ల వారు సరిగా ఎదగడం లేదని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. ఇటువంటి ఆందోళనకర పరిస్థితుల్లో గాజాలోకి ప్రతిరోజూ వందలాదిగా ఆహార ట్రక్కులు రావాలని ఐక్యరాజ్యసమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ (యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ) ప్రతినిధి అద్నన్ అబూ హస్నా పేర్కొన్నారు. కాల్పుల విరమణ జరిగితేనే గాజాలో మానవతా సంక్షోభం పరిష్కారమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. గాజా ప్రజలకు ఆహారం అందాలంటే ఆహార ట్రక్కులు కూడా సురక్షితంగా చేరాలని, అందుకు ఇజ్రాయిల్ సహకరించాలని అన్నారు. గాజాకు అందే ఆహార సాయం ముందుగా ఐక్యరాజ్య సమితి గిడ్డంగులకు చేరితే, అక్కడ నుండి పంపిణీ కేంద్రాల వద్దకు చేరుతుందని అన్నారు. గాజాలో మంచినీటి శుద్ధి కేంద్రాలను నాశనం చేశారు. దీంతో తాగు నీరు కలుషితమై వ్యాధులు వ్యాపిస్తున్నాయి.

# ఆరోగ్య శ్రీ సేవలపై డోలాయామానం?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో 1400 కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించడంతోపాటు ఆసుపత్రిలో సేవల ధరలు 20శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులు సేవలు నిలివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే తాజాగా జరుగుతున్న పరిణామాలు రోగులను అయోమయంలో పడేస్తున్నాయి.ప్రవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంపై రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రులలో సేవలు కొనసాగిస్తూ, వేరేవాటిలో మాత్రం సేవలు నిలివేవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే ఆరోగ్యశ్రీ సేవలపై ప్రభుత్వం స్పందిస్తూ కేవలం 13శాతం ఆసుపత్రులలో మాత్రమే ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయాయని, మిగతా ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ వైద్యం అందుతోందని అంటోంది. ఇలా విభిన్న ప్రకటనల ద్వారా ఆరోగ్యశ్రీ సేవల విషయంలో సందిగ్ధం నెలకొంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 2008లో ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి వచ్చింది. పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిచాలనే లక్ష్యంతో మొదలైన ఈ పథకం తరువాతి కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది, నేటికీ ఎదుర్కొంటూనే ఉంది. వైఎస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరోగ్యశ్రీ పథకం ఆయన మరణం తరువాత రోశయ్య హాయంలో కొంతకాలం ఆటంకాలు లేకుండా కొనసాగింది. ప్రవేటు ఆసుపత్రులకు బిల్లులు చెల్లించడం కోసం అప్పట్లో ఈ పథకం కొ?సం ప్రత్యేకంగా గ్రీన్ చానెల్ ఏర్పాటు చేసి మరీ 45 రోజుల్లోపే ప్రవేటు ఆసుపత్రులకు బకాయిలు విడుదల చేసేవారు. అప్పట్లో ఐఎఎస్ అధికారి బాబు ప్రత్యేక చొరవతో ఆసుపత్రులకు ఎటువంటి ఇబ్బందులు రాలేదు.2014 తరువాత పరిస్దితులు పూర్తిగా మారిపోయాయి. పెరుగుతున్న వేతనాలు, ఆసుపత్రి నిర్వహణ వ్యయం దృష్టిలో పెట్టుకుని ప్రతీ రెండేళ్లకోసారి రివ్యూచేసి , 20శాతం వైద్య సేవల ఖర్చు పెంచాలని ప్రవేటు ఆసుపత్రులు చేసిన వినతిని పరిగణలోకి తీసుకున్న అప్పటి ప్రభుత్వం , ఖచ్చితంగా పెంచుతామని హామీ ఇచ్చింది. అది మొదలు నేటి వరకూ ఒక్కసారి కూడా వైద్యసేవల ఖర్చు పెంపుపై కనీసం రివ్యూ




చేసిన దాఖలాలు లేవు. 20శాతం కాదుకదా, పైసా కూడా పెంచిన పరిస్దితి లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ ముఖ్య మంత్రి హోదాలో ఆరోగ్యశ్రీపై కనీసం ఒక్కటంటే ఒక్క సమీక్ష నిర్వహించలేదని నెట్ వర్క్ ఆసుపత్రులు ఆరోపిస్తున్నాయి. ఏళ్లతరబడి పేరుకుపోయిన నెట్ వర్క్ ఆసుపత్రుల సమస్యలు కనీసం పరిష్కారం దిశగా ఒక్క అడుగు పడలేదంటున్నారు. హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలో కొంత వరకూ నిధులు విడుదల చేశారు. గత రెండేళ్లుగా పాత బకాయిలు పూర్తిగా చెల్లించడం మానేశారు. ఇలా కర్ణుడి చావుకి వంద కారణాలు అన్నట్లుగా వైఎస్ హాయం తరువాత నెమ్మదిగా ఆరోగ్యశ్రీ తీవ్ర నిర్లక్ష్యానికి గురైయ్యిందనేది వాస్తవం. ఒకప్పుడు 20శాతం ఉచితంతో మొదలైన ఆరోగ్యశ్రీ తరువాత కాలంలో బిపిఎల్ లబ్దిదారులకు 80శాతం ఉచితం వైద్యం అందిస్తున్నాం. ఇలా దాదాపు పూర్తి స్దాయిలో క్రెడిట్ పై వైద్యసేవలు అందించడం, 1400కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు పేరుకు పోవడంతో దిక్కుతోచని స్దితిలో ఆరోగ్యశ్రీ సేవలు నిలివేస్తున్నామని చెబుతున్నాయి నెట్ వర్క్ ఆసుపత్రులు. రెండు రోజులుగా తెలంగాణలో ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతపై నెట్ వర్క్ ఆసుపత్రులకు తెలంగాణ ప్రభుత్వం స్వీట్ వార్నింగ్ ఇచ్చింది. వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా స్పందిస్తూ, గత ప్రభుత్వం నెలకు 50 కోట్ల రూపాయాలు మాత్రమే నిధులు విడుదల చేసింది, మేము 100 కోట్లు ఇస్తున్నాం. దయచేసి అర్థం చేసుకోండి. మీకు ఇచ్చిన అవకాశం మిస్ యూజ్ చేసుకోవద్దంటూ చెప్పారు.

## ఆయుర్వేద బిజినెస్ లోకి రిలయన్స్




ముంబై,: లయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ఇప్పుడు ఆయుర్వేదంలోకి అడుగుపెట్టారు. రిలయన్స్ రిటైల్-లింక్డ్ బ్యూటీ ప్లాట్‌ఫామ్ 'తిరా' కొత్త బ్యూటీ బ్రాండ్‌ను ప్రారంభించింది. ఈ బ్రాండ్ పేరు పురవేద. ఈ బ్రాండ్ ఆయుర్వేదం ఆధారంగా రూపొందించారు. పురవేద నాలుగు విభిన్న శ్రేణులతో ప్రారంభమైంది. కంపెనీ ఈ చర్య బాబా రాందేవ్ కంపెనీ పతంజలితో సహా అనేక ఆయుర్వేద కంపెనీలతో పోటీపడుతుంది. ఈ బ్రాండ్ ద్వారా, తిరా వినియోగదారులకు ఉత్తమ సౌందర్య ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.తిరా సహ వ్యవస్థాపకురాలు, అఖా భక్తి మోడీ లాంచ్ సందర్భంగా మాట్లాడుతూ.. 'పురవేదను ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఈ బ్రాండ్ భారతదేశ వారసత్వం, ఆవిష్కరణల మిశ్రమం. తిరాలో అందానికి అతీతంగా, స్వీయ సంరక్షణకు ప్రజలను ప్రేరేపించే బ్రాండ్‌లను ముందుకు తీసుకురావాలనుకుంటున్నాము. అని అన్నారు.పురవేద ఉత్పత్తులు సాంప్రదాయకమైనవి కానీ ఆధునిక పద్ధతిలో తయారు చేస్తారు. ఈ బ్రాండ్‌లో చర్మ సంరక్షణ , జుట్టు సంరక్షణ, శరీర సంరక్షణ ఉత్పత్తులు ఉన్నాయి. కంపెనీ మొత్తం 50 కంటే ఎక్కువ ఉత్పత్తులతో ప్రారంభమైంది. ఈ ఉత్పత్తులను నాలుగు వేర్వేరు శ్రేణులుగా విభజించారు. ఈ శ్రేణుల పేర్లు ధర, నియమం, సామ, ఉర్జా. వివిధ శ్రేణులలో వేర్వేరు పదార్థాలు ఉపయోగించారు. పురవేద ఉత్పత్తులను తిరా దుకాణాలు, తిరా వెబ్‌సైట్ నుండి కొనుగోలు చేయవచ్చు.రిలయన్స్ రిటైల్ 2023 సంవత్సరంలో తీరాను ప్రారంభించింది. తీరా భారతదేశంలోని 98% కంటే ఎక్కువ పిన్ కోడ్‌లకు డెలివరీ చేస్తుంది. దీనికి అనేక నగరాల్లో స్టోర్‌లు కూడా ఉన్నాయి. దీని ఉత్పత్తులను స్టోర్ నుండి లేదా తీరా వెబ్‌సైట్ నుండి కొనుగోలు చేయవచ్చు.


## ఇండియన్ సూపర్ క్రాస్ రేసింగ్ లీగ్‌లో కేటీఎం టీమ్..



ఇండియన్ సూపర్ క్రాస్ రేసింగ్ లీగ్ (ఐఎస్‌ఆర్‌ఎల్) కేటీఎం రేసింగ్, ట్రైకలర్ మోటార్ స్పోర్ట్స్ మధ్య కీలక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. దీని కింద ఐఎస్‌ఆర్‌ఎల్ సీజన్2లో కేటీఎం ప్రత్యేక నేమింగ్ రైట్స్ పార్టనర్, అధికారిక బైక్ భాగస్వామిగా మారింది. బ్రాండ్ అంబాసిడర్, ఇన్వెస్టర్‌గా బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ఈ లీగ్‌కు మద్దతిస్తున్నారు.ఈ భాగస్వామ్యం కింద, కేటీఎం ట్రైకలర్ మోటార్ స్పోర్ట్స్ పేరుతో రేసింగ్ టీమ్ పోటీపడనుంది. భారతీయ మోటార్ స్పోర్ట్ ఫ్రాంచైజీకి ఒక ప్రపంచ మోటార్ సైకిల్ తయారీ సంస్థ పేరు హక్కులను పొందడం ఇదే మొదటిసారి.

అనేక ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్స్ తో కేటీఎం దశాబ్దాల ప్రపంచ రేసింగ్ నైపుణ్యాన్ని మోటోక్రాస్, సూపర్ క్రాస్‌లలో తీసుకురానుంది.ప్రపంచ స్థాయి మోటార్ స్పోర్ట్స్ వ్యవస్థను నిర్మించడానికి ప్రపంచ బ్రాండ్లను భారతీయ జట్లతో ఏకం చేయాలనే లీగ్ దృష్టికి ఈ భాగస్వామ్యం సరిపోతుందని ఐఎస్‌ఆర్‌ఎల్ ప్రమోటర్ వీర్ పటేల్ అన్నారు. టీవీ, ఓటీటీ ప్లాట్ ఫామ్ లలో 20 మిలియన్లకు పైగా వీక్షకులతో విజయవంతమైన సీజన్ 1 తరువాత, సీజన్2 అక్టోబర్ 25-26 తేదీల్లో ప్రారంభమవుతుంది.

# వడివడిగా నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు..!



**ఒంగోలు,తెలంగాణ దిశ :**ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రకాశం జిల్లాలో కనిగిరి వరకు ట్రాక్ నిర్మాణం దాదాపు పూర్తయింది. దర్శి రైల్వే స్టేషన్ పనులుతుది దశకు చేరుకున్నాయి. ఈ ఏడాదిలోనే ఈ స్టేషన్ మీదుగా రైలు పరుగులు తీయనుంది. ఈ రైలు మార్గం అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుండి తిరుపతి, చెన్నై వెళ్లడం సులువు అవుతుంది. పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల స్వప్నం నెరవేరనుంది. ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన రైల్వే లైన్ నిర్మాణ పనులు మరింత వేగవంతం అయ్యాయి. హైదరాబాద్ వైపు నుంచి ఏపీకి కీలకమైన నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులు ప్రకాశం జిల్లాలో కొనసాగుతున్నాయి. కనిగిరి వరకు ట్రాక్ నిర్మాణ పనులు ప్రస్తుతం ట్రాక్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.. అలాగే రైల్వే స్టేషన్‌ల పనులు చేపట్టారు. ఈ మార్గంలో దర్శి రైల్వే స్టేషన్ పనులు దాదాపుగా పూర్తికాగా.. మెయిన్ రైల్వే ట్రాక్ పనులు పూర్తి చేశారు. లూప్‌లైన్ మూడు ట్రాక్ పనులు కూడా ముగింపులో ఉన్నాయి. ప్రస్తుతం దర్శి రైల్వే స్టేషన్‌లో టికెట్ కౌంటర్‌తో పాటుగా ప్రయాణికులు కూర్చోవడానికి సౌకర్యంగా బల్లలు, తాగునీరు కోసం ఏర్పాట్లు చేసి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారు. అధికారులకు సంబంధించి గెస్ట్ హౌస్, సిగ్నల్ ఆఫీస్ పనులు ముగించారు.దర్శి రైల్వే స్టేషన్ బయట, లోపల లైట్లు ఏర్పాటు చేస్తున్నారు.. స్టేషన్ బయట గ్రీనరీ ఉండేలా చక్కగా మొక్కలు నాటారు. 90శాతం వరకు పనులు పూర్తయ్యాయని.. మిగిలిన పనుల్ని త్వరలోనే పూర్తి చేస్తామంటున్నారు అధికారులు. ఇప్పటికే ప్యాసింజర్ రైలుతో ట్రయల్ రన్ నిర్వహించామని.. ఈ ఏడాదిలో దర్శి రైల్వే స్టేషన్ మీదుగా రైలు పరుగులు తీయడం ఖాయం అంటున్నారు. అయితే ప్రస్తుతం హైదరాబాద్ నుంచి తిరుపతి, చెన్నై వెళ్లాలంటే మూడు రైలు మార్గాలు ఉన్నాయి. ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే కనుక.. హైదరాబాద్ వైపు నుంచి తిరుపతి, చెన్నై వైపు చాలా త్వరగా వెళ్లొచ్చు అంటున్నారు.నడికుడి నుంచి శ్రీకాళహస్తి వరకు 309 కిలోమీటర్లు ఉన్న ఈ రైల్వే లైన్ పనుల్ని ఐదు దశలుగా చేపట్టేందుకు ప్లాన్ చేశారు. ప్రకాశం జిల్లాలో మూడు, నాలుగు దశల్లో ఈ పనులు కొనసాగుతున్నాయి. ఈ ట్రాక్ నిర్మాణం ప్రకాశం జిల్లాలోని పొదిలి సమీపంలో గార్లపేట వరకు (145 కిలోమీటర్లు) వరకు దాదాపుగా పూర్తయ్యింది.. కేవలం 200 మీటర్లు మాత్రమే మిగిలి ఉంది. ప్రస్తుతం కనిగిరి వైపుగా ట్రాక్ నిర్మాణ పనులు వేగవంతం చేశారు. అలాగే పొదిలి, గార్లపేట, కనిగిరి, గౌతువారిపల్లి రైల్వే స్టేషన్ పనులు కూడా ముగింపు దశకు వచ్చాయి.పేరంగుడిపల్లి దగ్గర ఈ రైల్వే లైన్‌కు సంబంధించిన బ్రిడ్జి నిర్మాణం మాత్రం.. నేషనల్ హైవే పనులు పూర్తయ్యాకే చేపడతాము అంటున్నారు. ఇక కనిగిరి నుంచి పామూరు మధ్యలో రైల్వే లైన్ పనుల కోసం టెండర్ల పూర్తి చేశారు.. త్వరలోనే పనులు ప్రారంభించే అవకాశం ఉందంటున్నారు.నడికుడి నుంచి శ్రీకాళహస్తి రైల్వే లైన్ కోసం పశ్చిమ ప్రకాశం జిల్లావాసులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా దర్శి, పొదిలి, కనిగిరి ప్రాంతానికి చెందినవారు ఈ రైల్వే లైన్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత ఏడాదిన్నరగా ఈ రైల్వే లైన్ పనులు వేగవంతం చేశారు.. అలాగే పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తిచేసి పనుల్ని మరింత వేగవంతం చేశారు. అన్ని కుదిరితే ఈ ఏడాది దర్శి, పొదిలి మీదుగా కనిగిరి వరకు రైలు పరుగులు తీయడం ఖాయం అంటున్నారు.

## సైబర్ నేరాల విశ్వరూపం..

# 8 సెకన్లకు ఒక నేరం



ఢిల్లీ,: ఎనిమిది సెకన్లు అంటే ఎనిమిది సెకన్లు. మరింత వివరంగా చెప్పాలంటే.. ఇప్పుడు మీరు ఈ వార్తను చదవటం మొదలు పెట్టి దగ్గర దగ్గర 8 సెకన్లు పడుతుంది. ఇంత స్వల్ప వ్యవధిలో దేశంలో ఒకరు సైబర్ నేరానికి బాధితులుగా మారిపోయి ఉంటారు. సైబర్ నేరాల తీవ్రత ఎంత ఎక్కువ ఉందన్న దానికి ఇదో నిదర్శనంగా చెప్పాలి. 2023తో పోలిస్తే 2024లో సైబర్ నేరాల తీవ్రత ఏకంగా 209 శాతం పెరిగిన వైనాన్ని తాజాగా విడుదలైన నివేదిక వెల్లడించింది. గత ఏడాది అంటే 2024లో సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టిన మొత్తం ఎంతో తెలుసా? అక్షరాల రూ.22,854 కోట్లు.

ఇంత భారీగా సైబర్ నేరగాళ్లు చెలరేగిపోతున్న వేళ.. వారికి చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది. సైబర్ నేరగాళ్లు విసిరే ఉచ్చుల్లో ఇట్టే చిక్కుకుంటున్న బాధితులు లబోదిబోమంటున్నారు. తమ జీవిత కాలం కష్టపడి సంపాదించిన మొత్తాల్ని ఇట్టే పోగొట్టుకుంటున్నారు. అమెరికన్స్ కోసం కాదా? అత్యాశ..అమాయకత్వం.. అవగాహన లేకపోవటం.. అనవసర భయాందోళనలకు గురి కావటం లాంటి వాటితో సైబర్ నేరగాళ్లకు దొరికిపోతున్నారు. 2024లో దాదాపు 36 లక్షల మంది మోసపూరిత లింక్ ను తెరవటం.. మోసగాళ్ల ఫోన్ కాల్స్ కు స్పందించటం ద్వారా భారీగా డబ్బులు పోగొట్టుకున్నారు. సైబర్ నేరగాళ్లను కట్టడి చేసే క్రమంలో కేంద్ర ప్రభుత్వం 9.42 లక్షల సిమ్ కార్డుల్ని.. 2.63 లక్షల ఎంఐ నెంబర్లను బ్లాక్ చేసింది. వివిధ బ్యాంకుల్లో సైబర్ నేరగాళ్లకు సంబంధించిన 24 లక్షల తప్పుడు బ్యాంకు ఖాతాల్ని గుర్తించి ఫ్రీజ్ చేసింది.

గత ఏడాది 10,599 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశారు.అయినప్పటికి భారీ ఎత్తున సైబర్ నేరాలకు పాల్పడుతున్న వైనాన్ని చూస్తే.. ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండటం అవసరం. ఎవరో ఏదో భయపెట్టారని.. టెన్షన్ కు గురి చేశారని ఆగం కాకుండా ఉండటం చాలా అవసరం.

# ఎరువుల డీలర్లకు అవగాహన






**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :** రైతాంగాన్ని ఆధునిక పంటలవైపు మళ్లించడంతో అవసరం మేర మందులు వినియోగంపై రైతులకు అవగహన కల్పించడలో ఫర్టిలైజర్ దుకాణం డీలర్ల పాత్ర చాలాకీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఐడిఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇన్‌పుట్ డీలర్లకు నిర్వహించిన "దేశీ డిప్లమాఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ప్రోగ్రా మ్"లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని ఇన్పుట్ డీలర్లకు దిశా నిర్దేశంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లా డుతూ,జిల్లాలో ఇప్పటివరకు 6బ్యాచ్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహి ంచి విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామాలలో పురు గుమందు దుకాణాలు నిర్వహించుకోవడాకి అవకాశం లభించిందని 7వ బ్యాచ్ లోని వ్యక్తులు సైతం వ్యవసాయ సైంటిస్టులచే నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు హాజరు కావాలని సూచించారు. వ్యవసాయ రంగంలో కొత్త వరవడికలు నేర్చుకొని గ్రామీణ స్థాయిలో రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవాలని స్పష్టం చేసారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు,ఎరువులు,విత్తనాలు, పురుగుమందులు వాడకంవంటి అంశాలపై సరైన అవగాహన కలిగించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇన్‌పుట్ డీలర్లు రైతులకు నమ్మకమైన సమాచారం, నాణ్యమైన ఉత్పత్తులు అందించి వ్యవసాయ ఉత్పత్తులు పెంచడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. అలాగే వ్యవసాయ రంగం ఆధునికత వైపు దూసుకుపోతున్న ఈ కాలంలో, ప్రతి ఇన్‌పుట్ డీలర్ రైతుల మిత్రుడిగా, మార్గదర్శిగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఔత్సాహిక డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీల కోసం రగడ..!

**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ దిశ :** ఇసుక క్యారీల కోసం రగడ మొదలైంది. ఓ వర్గానికి గుత్తేదారులు వంతపాడుతూ.. అధికారులతో పావులు కదుపుతూ ఇసుక క్యారీని తమకు కాకుండా చేయాలని చూస్తూ గిరిజనుల ఆస్తిని కొల్లగొట్టాలని చూస్తున్నారని మరో వర్గం ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ మణుగూరు మండలం కె.కొండాపురం గ్రామనికి చెందిన శ్రీ సీతారామ సొసైటీ సభ్యులు గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ సొసైటీ అధ్యక్షురాలు లావణ్య మాట్లాడుతూ.. గుత్తేదారులు ఇచ్చే డబ్బులకు ఆశపడి అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారని, సొసైటీ రిజిస్ట్రేషన్ మా సొసైటికి చేసి ఆరు నెలలు అవుతున్నా ఇసుక క్యారీని కేటాయించకుండా రెండు వారాల కిందట అక్రమ మార్గంలో సరైన పత్రాలు లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న సొసైటికి కేటాయింపులు చేశారని ఆరోపించారు. మా సంఘంపై ఉద్దేశపూర్వకంగా లేనిపోని అభాండాలు వేస్తూ ఎంక్వైరీల పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని, మా సొసైటికి అన్ని అర్హతలు ఉన్నా గుత్తేదారుల కనుసన్నల్లో అధికారులు పనిచేస్తూ మాకు తీరని అన్యాయం చేస్తున్నారని, సొసైటీకి రాజీనామా చేసిన అన్ని పత్రాలు ఉన్నప్పటికీ రెండు సంఘాలలో కొనసాగుతున్నామని తప్పుడు పత్రాలు ద్వారా ఇసుక క్వారీ మాకు కాకుండా చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ ముత్యాలమ్మ ఇసుక క్వారీ పాలక వర్గం రిజిస్ట్రేషన్ లో కె.కొండాపురంతో పాటు అన్నారం గ్రామాల పేరుతో చేశారని, కానీ రెవెన్యూ పంచాయతీలు వేరని, కానీ అధికారులు గుత్తేదారుల డబ్బులకు లొంగి కె.కొండాపురం గ్రామానికి చెందిన మాకు కాదని ఇతర గ్రామాలకు, ప్రభుత్వం ఉద్యోగం ఉన్న వారు సభ్యులుగా చేసి రిజిస్ట్రేషన్ చేశారని, ఎంక్వైరీ ఆఫీసర్ స్వప్న ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమకు అన్యాయం చేస్తోందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు విన్నవించగా, ఆయన సానుకూలంగా స్పందించా రని, సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వెంకట నర్సమ్మ, జయలక్ష్మి, భారతి, నాగలక్ష్మి, యర్రమ్మ, నర్సమ్మ, వెంకటరమణ, భద్రమ్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



# బంగారు, వెండి బల్లుల తాపడాలు మారలేదు: కంచి ఆలయం

చెన్నై: తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో బల్లుల విగ్రహాలకు ఉన్న తాపడాలను మార్చినట్లు ఫిర్యాదు అందడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఆలయ మేనేజ్‌మెంట్ స్పందిస్తూ ఆరోపణలను తోసిపుచ్చింది. ఆ విగ్రహాల్లో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది. "ఆలయంలోని బంగారు, వెండి బల్లుల విగ్రహాలు సీలింగ్‌కు అలాగే ఉన్నాయి. వాటిని తొలగించడంగానీ.. తాపడాలను మార్చడం గానీ చేయలేదు. దీనిపై ఆలయాల ఉద్యమకారుడు తప్పుడు, నిరాధార ఆరోపణలు చేశారు. ఆయనపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం" అని ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి వెల్లడించారు. కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో ప్రస్తుతం పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆలయంలోని పురాతన బంగారు,వెండి బల్లుల తాపడాలను మార్చేసి వాటి స్థానంలో కొత్త తాపడాలను ఏర్పాటుచేశారని శ్రీరంగానికి చెందిన రంగరాజ నరసింహ ఫిర్యాదు చేశారు. దీంతో విగ్రహాల అక్రమ తరలింపు నిషేధ విభాగం పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు. ఈనేపథ్యంలో బుధవారం ఆలయ ఈవో రాజ్యలక్ష్మిని పోలీసులు 8 గంటల పాటు విచారించారు. ఆలయంలోని ఇతర సిబ్బందిని కూడా ప్రశ్నించారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. అవసరమైనప్పుడు విచారణకు రావాలని ఆలయ ఈవో, సిబ్బందిని ఆదేశించినట్లు తెలిసింది. 108 దివ్య క్షేత్రాల్లో ఒకటైన కాంచీపురంలోని ఈ ప్రసిద్ధ వరదరాజస్వామి ఆలయంలో బంగారు, వెండి బల్లులు విశిష్టమైనవి. నిత్యం ఈ ఆలయాన్ని దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులు దర్శించుకుంటారు. ఇక్కడి బంగారు, వెండి బల్లులను తాకితే దోషనివారణ జరుగుతుందని నమ్మకం.

# వెనిజులా తీరం వెంబడి అమెరికా బాంబర్ల చక్కర్లు..!

కరాకస్: అమెరికా, వెనిజులా మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. రెండు అమెరికా %దీ%-52 బాంబర్లు కరేబియన్ సముద్రంలో వెనిజులా తీరం వెంబడి ప్రయాణించాయి. ఇటీవలి వారాల్లో అమెరికా సైనిక విమానాలు ఈ ప్రాంతంలో శక్తి ప్రదర్శన చేయడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం.

ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న వైరాన్ని మరింత పెంచింది. విమాన కదలికలను ట్రాక్ చేసే వెబ్‌సైట్ 'ఫ్లైట్ రాడార్ 24'డేటా ప్రకారం, ఈ రెండు బాంబర్లు వెనిజులా తీరానికి సమాంతరంగా ప్రయాణించాయి. ఆ తర్వాత రాజధాని కరాకస్‌కు ఈశాన్య దిశలో కాసేపు చక్కర్లు కొట్టి, తిరిగి తీరం వెంబడి ప్రయాణిస్తూ ఉత్తర దిశగా సముద్రంలోకి వెళ్లిపోయాయి.

అక్టోబర్ మధ్య నుంచి అమెరికా సైనిక విమానాలు వెనిజులా సమీపంలో ప్రయాణించడం ఇది నాలుగోసారి. గతంలో ఒకసారి %దీ%-52, రెండుసార్లు బాంబర్లు ఇలాంటి విన్యాసాలు చేశాయి. ఈ ప్రాంతంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు సైనిక చర్యలు చేపడుతున్నామని వాషింగ్టన్ చెబుతోంది. ఇందులో భాగంగానే యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ యుద్ధనౌక బృందాన్ని లాటిన్ అమెరికాకు పంపింది. ప్యూర్టోరికోలో -35 స్టెల్త్ యుద్ధ విమానాలను, కరేబియన్ సముద్రంలో ఆరు నౌకాదళ నౌకలను మోహరించింది. సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు డ్రగ్స్ రవాణా చేస్తున్నాయనే ఆరోపణలతో 17 నౌకలపై దాడులు చేశామని, ఈ దాడుల్లో 67 మంది మరణించారని అమెరికా పేర్కొంది.

అయితే, లక్ష్యంగా చేసుకున్న నౌకలు మాదకద్రవ్యాల రవాణాకు ఉపయోగించబడ్డాయని గానీ, అవి దేశానికి ముప్పుగా పరిణమించాయని గానీ అమెరికా ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలను విడుదల చేయలేదు. ఈ సైనిక కదలికలు, దాడులతో ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

డ్రగ్స్ నిరోధం అనేది కేవలం ఒక సాకు మాత్రమేనని, అధ్యక్షుడు నికోలస్ మాదూరో ప్రభుత్వాన్ని కూలదోయడానికే వాషింగ్టన్ కుట్ర పన్నుతోందని వెనిజులా తీవ్రంగా ఆరోపిస్తోంది.

# రష్యాలో భారతీయ విద్యార్థి అనుమానాస్పద మృతి!

లక్ష్మణ్‌గఢ్: పాలు కొనడానికి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమయ్యాడు. 19రోజుల తర్వాత అతని మృతదేహం ఓ నదిలో దొరికింది. రాజస్థాన్‌లోని లక్ష్మణ్‌గఢ్ పరిధిలోని కఫన్‌వాడ గ్రామానికి చెందిన అజిత్ సింగ్ చౌధరి అనే యువకుడు.. రష్యాలోనిబష్కిర్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదువుతున్నాడు. యూఫా నగరంలో ఉంటున్న అతడు ఉదయం 11 గంటల సమయంలో పాలు కొనుగోలు చేయడానికి వెళ్తున్నానని చెప్పి హాస్టల్ నుంచి బయటకు వెళ్లాడు. తిరిగిరాలేదు. దీంతో అదృశ్యమైన అతని గురించి పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం అతని మృతదేహం వైట్ రివర్ డ్యామ్‌లో లభించింది. అయితే దీనిపై రష్యాలోని ఇం డియన్ ఎంబసీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు.

కానీ అతని మృతికి సంబంధించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. 19 రోజుల క్రితమే నది ఒడ్డున అతని దుస్తులు, మొబైల్ ఫోన్, బూట్లు లభించాయని విదేశాంగ శాఖ మాజీ మంత్రి జితేంద్ర సింగ్ అల్వార్ వెల్లడించారు. అనుమానాస్పద పరిస్థితుల్లో యువకుడితో ఏదో అసహ్యకరమైన ఘటన జరిగిందని ఎక్స్ వేదికగా ఆయన ఆరోపించారు. ఎన్నో ఆశలతో అతని కుటుంబ సభ్యులు వైద్యవిద్యను అభ్యసించేందుకు 2023లో రష్యాకు పంపించారు. అయితే అతని మృతదేహం నదిలో లభించిందని ఈ రోజు వచ్చిన వార్త దిగ్భ్రాంతి కలిగించిందని పేర్కొన్నారు.

# మెట్రో ప్లాట్ ఫాంల వద్ద స్టీల్ గ్రిల్స్



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో ప్లాట్‌ఫామ్‌ల వద్ద స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. మెట్రో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదట కొన్ని ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేసి.. ఆ తర్వాత క్రమంగా అన్ని స్టేషన్లకు విస్తరించాలని చూస్తోంది. రానున్న రెండున్నర ఏళ్లలో హైదరాబాద్‌లోని అన్ని మెట్రో స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్ అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.ప్రయాణికులకు భద్రత కోసం హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్.. అనేక చర్యలు చేపడుతోంది. నిత్యం ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలు, ఇతర పనుల కోసం మెట్రోలో ప్రయాణించేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే రద్దీ సమయా ల్లో మెట్రో స్టేషన్లు.. ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. నిత్యం మెట్రో రైళ్లలో లక్షలాది మంది ప్రయాణిస్తున్నారు. దీంతో కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండా స్టేషన్లు, ప్లాట్‌ఫామ్‌లు నిండిపోతు న్నాయి. దీంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు చూస్తున్నారుఇక మెట్రో రైలు వచ్చే సమయంలో ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్న ప్రయాణికుల మధ్య తోపులాటలు చోటు చేసుకుంటుండటంతో.. వారు రైలు పట్టాలపై పడే ప్రమాదం ఉంది. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు ముందుగానే అలర్ట్ అవుతున్నారు. మెట్రో ప్లాట్‌ఫామ్‌లపై స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మెట్రో రైలు డోర్ల వద్ద కాకుండా కోచ్‌ల పొడవునా.. ప్లాట్‌ఫామ్‌పై ఈ ఉక్కు కంచెను ఏర్పాటు చేయనున్నారు.మొదట కొన్నిస్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్‌ను ఏర్పాటు చేసి.. అవి ఏరకంగా పనిచేస్తున్నాయో చూసి.. ఆ తర్వాత క్రమంగా మిగిలిన స్టేషన్లకు విస్తరించాలని భావిస్తున్నారు.వచ్చే రెండున్నర సంవత్సరాల్లో నగరవ్యాప్తంగా అన్ని స్టేషన్లలోనూ ఈ స్టీల్ గ్రిల్స్ తీసుకురావాలని యోచిస్తున్నారు. అయితే ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం పట్ల ప్రయాణికులు, నెటిజన్ల నుంచి భిన్న స్వరాలు వినిపిస్తు న్నాయి. మెట్రో రైలు వద్ద గ్రిల్స్ ఏర్పాటు చేయడం వల్ల.. తోపులాటలు జరిగినా ప్రయాణికులు పట్టాలపై పడి ప్రాణాలు కోల్పోవడం, గాయాల పాలు కాకుండా ఉంటుందని కొందరు పే ర్కొంటున్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు మున్సిపాలిటీ వారి వినూత్న కార్యక్రమం..




**జమ్మికుంట,తెలంగాణ దిశ :** జమ్మికుంట,నుండి హుజూరాబాద్ వైపుగా వెళ్ళే దారిలో డివైడర్స్ కు వాహనదారులు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రహించి సాలిడ్ వేస్ట్ రూల్స్ ప్రకారం రెడ్యూస్, రియూస్, రీసైక్లింగ్ నుండి జమ్మికుంట మున్సిపా లిటి వాహనాలకు ఉపయోగంలేని వాహనాల టైర్లతో డివైడర్స్ కు కొటేషన్ లతో గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట నుండి హుజూరాబాద్‌కు వెళ్లే డివైడర్స్ సమీపంలోచాలా రోడ్డు ప్రమాదాలు జరిగాయని, వాటిని అరికట్టేందుకు మున్సిపల్ వాహనాల ఉపయోగం కానీ టైర్లను డివైడర్లకు రంగులతో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పనికిరాని టైర్లను రీయూజ్ చేసి ఇటువంటి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అధిక నష్టం వాటిల్లకుండా అరికట్టవచ్చని ఆయన తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో డిఆర్ సిసి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దీనివల్ల పారిశుధ్య కార్మికులు వాటిని రీయూజ్ చేసి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని వారికే అందే విధంగా చూస్తున్నామని, ఇటువంటి కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, మున్సిపల్ అధికారులకు, కార్మికులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు..

# మినిట్‌మ్యాన్-3 క్షిపణి ప్రయోగం

## శక్తిమంతమైన క్షిపణిని పరీక్షించిన అమెరికా

కాలిఫోర్నియా: అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, అమెరికా తన అణు సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. కాలిఫోర్నియాలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నవంబర్ 5న 'మినిట్‌మ్యాన్-3' అనే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఇది కేవలం ఆయుధ వ్యవస్థల విశ్వసనీయతను అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని అధికారులు ప్రకటించినప్పటికీ, దీని వెనుక బలమైన వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. యూఎస్ ఎయిర్ ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ ఈ ప్రయోగాన్ని ధ్రువీకరించింది.

ఈ క్షిపణి సుమారు 7,500 కిలోమీటర్లు ప్రయాణించి, పసిఫిక్ మహాసముద్రంలోని మార్షల్ దీవుల సమీపంలో ఉన్న రోనాల్డ్ రీగన్ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ టెస్ట్ సైట్‌లోని లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని అధికారులు తెలిపారు. ఇది కేవలం వ్యవస్థల పనితీరు, వేగం, కచ్చితత్వాన్ని అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని,ఇందులో ఎలాంటి అణు వార్‌హెడ్‌లు ఉపయోగించలేదని పెంటగాన్ స్పష్టం చేసింది. రష్యా, చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయని, ఈ పోటీలో అమెరికా వెనుకబడకూడదన్న ఉద్దేశంతో అధ్యక్షుడు ట్రంప్ ఈ పరీక్షలకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎలాంటి పేలుడు పదార్థాలతో కూడిన అణు పరీక్షలు నిర్వహించ బోమని అమెరికా ఇంధన శాఖ స్పష్టం చేసినప్పటికీ, ఈ ప్రయోగం ప్రచ్ఛన్నయుద్ధ కాలం నాటి అణు పోటీని గుర్తుచేస్తోందని నిపుణులు అంటున్నారు.మినిట్‌మ్యాన్-3 అమెరికా అమ్ములపొదిలో అత్యంత పురాతనమైన, భూమి నుంచి ప్రయోగించే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. 1970ల నుంచి ఇది సేవలో ఉంది. నిమిషం వ్యవధిలోనే ప్రయోగించ గలదు కాబట్టే దీనికి ఆ పేరు వచ్చింది. ఇది సుమారు 13,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. ప్రస్తుతం అమెరికా వద్ద ఇలాంటివి 400 క్షిపణులు ఉన్నాయి. 2030 నాటికి వీటి స్థానంలో కొత్త క్షిపణులను ప్రవేశపెట్టాలని అమెరికా యోచిస్తోం ది.ఈ ప్రయోగం అణ్వాయుధాల భయానక విధ్వంసాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం అమెరికా వద్ద ఉన్న అత్యంత శక్తిమంతమైన %దీ%83 అణు బాంబు సామర్థ్యం 1.2 మెగాటన్నులు. అంటే హిరోషిమా బాంబు కంటే 80 రెట్లు ఎక్కువ. ఇదిఒక నగరంపై పడితే 10-15కిలోమీటర్ల పరిధిలోని ప్రతిదీ బూడిదైపోతుంది. ఇటీవల, ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేయగల అణ్వాయుధాలు తమ వద్ద ఉన్నాయని అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. నిపుణుల అంచనా ప్రకారం, నాగరికతను నాశనం చేయడానికి 100-400 అణు వార్‌హెడ్‌లు చాలు. ఈ నేపథ్యంలో, మినిట్‌మ్యాన్-3 వంటి పరీక్షలు ఒకవైపు అమెరికా సైనిక సన్నద్ధతను చాటుకోవడానికే కాకుండా, ప్రత్యర్థి దేశాలకు ఒక హెచ్చరికగా కూడా ఉపయోగపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే



**రామగుండం,తెలంగాణ దిశ :** రామగుండం కార్పొరేషన్ ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ రామగుండం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీని రామగుండం మున్సిపల్ ఆఫీసులో గుర్రం శ్రీనివాస్ గౌడ్ కలిసి సర్వేకు సంబంధిం చినటువంటి కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలలో రామగుండంఉందని పట్టణా లు గ్రామాలలో ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వే చేసినట్లు తెలిపారు. ప్రజల ఉపాధి స్థితిగతులపై నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా రామగుండం పట్టణంలో సర్వే ప్రారంభించామని గణంకశాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ప్రత్యేక ట్యాబ్ ద్వారా12 కుటుంబా లనుఎంపిక చేస్తామన్నారు. ఇందులో కుటుంబ యజమాని పేరు సభ్యుల వివరాలు విద్యార్హతలు వృత్తివిద్య కోర్సులు స్వయం ఉపాధి తదితర అంశాలునమోదు చేస్తామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# మొక్కల సంరక్షణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## పెగడపల్లి ఎంపీడీఓ ప్రేమ్ సాగర్

**పెగడపల్లి,తెలంగాణ దిశ :** మొక్కల సంరక్షణలో తగు జాగ్రత్తలు, మెలకువలు తీసుకొని మొక్కలను సంరక్షించాలని, కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న వరి ధాన్యం ఒంగోలను వేగవంతం చేయాలని సిబ్బందికి పెగడపల్లి ఎంపీడీఓ ఇ. ప్రేమ్ సాగర్ ఆదేశించారు.

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి, కీచులాటపల్లి,ఎల్లాపూర్ గ్రామాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇ. ప్రేమ్ సాగర్సందర్శి ంచి ఆయా గ్రామాల్లోని నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలను, వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

మొక్కల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వన సేవకులకు, క్షేత్ర సహాయకులకు పలు సూచనలు చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని పరిశీలించి మార్చరైజేషన్ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికుమార్ రెడ్డి, ఈజీఎస్ ఏపీఓ అనిల్ కుమార్, టిఏ నాని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు నరేందర్, డి శ్రీనివాస్, క్షేత్ర సహాయకులు మల్లేశం, లక్ష్మి, కారోబార్ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సినిమా..

## ఆట పేరుతో బుక్కయిపోయిన ఆలియా



ఒకరితో ప్రేమలో ఉన్నాడని తెలిసీ ఆయువకుడిని ప్రేమిస్తానని, అతడినే ఇష్టపడతానని అంటే దాని అర్థం ఏమిటి? నైతికంగా తప్పుడు ప్రవర్తన గానే దీనిని భావిస్తారు. అయితే సిగ్గు విడిచి అలాంటి పనికి తాను సిద్ధమేనని ఒప్పుకుంది ఆలియా భట్. టూమచ్ విత్ ట్వింకిల్ అండ్ కాజోల్ షోలోమీరు ఇష్టపడతారా? అనే విచిత్రమైన విభాగంలో ఆలియా భట్ తన గుట్టును దాచుకోకుండా బయటపెట్టేసింది. ప్రస్తుతం ఈ ఇంట్రెస్టింగ్ క్లిప్ అంతర్జాలంలో వైరల్ అవుతోంది. వీడియో క్లిప్ చూడ గానే ఆలియా భట్‌పై నెటిజనులు విరుచుకుపడుతున్నారు. గేమ్ షోలో ఆలియా వ్యాఖ్యానిస్తూ, తన స్నేహితురాలి మాజీతో ప్రేమలో పడతాను అనే ఆప్షన్ ని ఎంచుకుంది. ఇది నిజంగా కత్రినను మోసం చేయడమే నని కూడా జనం కామెంట్ చేస్తున్నారు. ఆ సమయంలో కాజోల్, వరుణ్ అందరూ ఆశ్చర్యపోయారు. గతంలో కత్రినతో రణబీర్ రిలేషన్ షిప్ లో ఉన్న సమయంలోనే ఆలియాతోను అతడు డేటింగ్ చేసాడనే పుకార్లు ఉన్నాయి. ఇప్పుడు మరోసారి ఆలియా కారణంగానే రణబీర్ తన ప్రియురాలు కత్రిన నుంచి విడిపోయాడు! అనే అర్థం వచ్చేలా వ్యవహారం కనబడటంతో నెటిజనులు ఆలియాపై విరుచుకుపడుతున్నారు.ఆలియా కారణంగానే రణబీర్ తనప్రేయసి కత్రినను మోసం చేసాడా?అంటూ ప్రశ్నిస్తున్నారు. అసలే ఆలియా కారణంగానే ఇలా జరిగిందని అప్పట్లో పుకార్లు ఉన్నాయి.. వాటిని ఇంకా ప్రజలు మర్చిపోకపోయినా, ఇప్పుడు ఆలియా నోరు జారడం కొంప ముంచింది.

## నాని టైర్-2 హీరోనా..?



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకు పోతున్న విషయం తెలిసిందే. వరుస హిట్స్ తో ఫుల్ జోష్ లో ఉన్న ఆయన.. ఇప్పుడు మరిన్ని సినిమాలతో బిజీగా ఉన్నారు. క్రేజీ ప్రాజెక్టులు తన లైనప్ లో చేర్చుకుంటున్నారు. రీసెంట్ గా హిట్-3తో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ ను సొంతం చేసుకున్న నాని.. అంతకుముందు హ్యాట్రిక్ సాధించారు. దసరా మూవీతో మంచి హిట్ సొంతం చేసుకున్న నేచురల్ స్టార్.. ఆతర్వాత హాయ్ నాన్న మూవీతో మెప్పించారు. మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. అనంతరం సరిపోదా శనివారంతో ఇంకో హిట్ ను సాధించారు. ఇప్పుడు హిట్-3తో వరుసగా నాలుగో విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు ప్యారడైజ్ మూవీ లో నటిస్తూ బిజీగా ఉన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. నాని కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో రూపొందుతోంది. వచ్చే ఏడాది మార్చి 26న రిలీజ్ కానున్న ఆ మూవీపై ఇప్పటికే ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. రీసెం ట్ గా లీక్ అయిన నాని లుక్.. వాటిని మరింత పెంచింది. హైదరాబాద్ బ్యాక్ డ్రాప్ లో గ్యాంగ్ స్టర్ డ్రామాగా రూపొందనుంది. ఆ సినిమాతో కూడా హిట్ అందుకుంటారని అంతా అప్పుడే ఫిక్స్ అయిపోయారు. అదే సమయంలో టాలీవుడ్ టైర్-2 హీరోల్లో నాని ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకు న్నారు. అనేక విషయాల్లో నాని టాప్ లో ఉన్నారు. కొంతకాలంగా ఆయన నటిస్తున్న సినిమాలు అన్ని.. స్ట్రాంగ్ ఓపెనింగ్స్ సాధిస్తున్నాయి. బలమైన బాక్సాఫీస్ పుల్ ను చూపిస్తున్నాయి. ఓవర్సీస్ లో కూడా మిలియన్ డాలర్ మార్క్ క్రాస్ చేస్తున్నాయి. అక్కడ కూడా నానికి మంచి ఫ్యాన్‌బేస్ ఉంది. దీంతో ఆయన నటించిన సిని మాలు ఫారిన్ లో కూడా సాలిడ్ కలెక్షన్స్ సాధిస్తున్నాయి. ముఖ్యంగా నేచురల్ స్టార్ సినిమాలు మినిమమ్ గ్యారంటీ అంతా ఫిక్స్ అయ్యేలా క్రేజ్ సంపాదించుకున్నారు. వర్త్ బుల్ మూవీస్ అనేలా స్టాంప్ వేసుకున్నారు. అదంతా ఆయన స్క్రిప్ట్ సెలక్షన్ వల్లే అని చెప్పాలి. ఎందుకంటే ప్రేక్షకులు భావోద్వేగపరంగా కనెక్ట్ అయ్యే కథలు మాత్రమే నాని ఎంచుకుంటున్నారు. అటు కమర్షియల్ గా.. ఇటు కంటెంట్ బేస్డ్ గా సమతుల్యం చేసుకుంటున్నారు. ముఖ్యంగా యాక్టింగ్ తో మెప్పిస్తున్నారు.

## 150 కోట్ల నుంచి 300 కోట్లకు..
## పెళ్లితో పీక్‌లో స్టార్ కపుల్



**ఒక** స్టార్ లైఫ్ లో సెటిలయ్యాడా లేదా ఎలా చెప్పగలం. అతడి సక్సెస్ రేటు- ఫ్యాన్ ఫాలోయింగ్, సొంత గృహాలు- హొదా, పారితోషికం, లగ్జరీ కార్లు, వ్యాపారాల్లో పెట్టుబడులు, భవిష్యత్ కమిట్ మెంట్లు.. ఇవన్నీ చూడాలి. ఆ రకంగా చూస్తే,



ఇప్పుడు విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న అలయెన్స్ లైఫ్ లో ఫుల్ గా సెటిలైనట్టేనని ఫైనాన్షియల్ ఎక్స్ పర్ట్స్ అంచనా వేస్తున్నారు. ఈ జంట నికర ఆస్తుల విలువ సుమారు 150 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. విజయ్ దేవరకొండ ఒక్కో సినిమాకి 15 కోట్ల మేర పారితోషికం అందుకుంటుంటే, రష్మిక మందన్న ఏడాదికి నాలుగైదు సినిమాల్లో నటించేస్తూ ఏకంగా ఒక్కో సినిమాకి 4 నుంచి 12 కోట్ల వరకూ అం దుకుంటోంది. బాలీవుడ్ లో సికందర్ సినిమాలో నటించినందుకు 13 కోట్లు అందుకుందని సమాచారం ఉంది. పుష్ప 2 కోసం 10 కోట్లు అందుకున్న రష్మిక తదుపరి బాలీవుడ్ చిత్రాలకు భారీ మొత్తంలో పారితోషికాలు అందుకుంటోంది. విజయ్ కి జూబ్లీహిల్స్ లో 15 కోట్ల ఖరీదైన సొంత ఇల్లు ఉంది. అలాగే ఖరీదైన కార్లు అతడి సొంతం.రూ.65 -68 లక్షల విలువైన బీ ఎండబ్ల్యూ 5 సిరీస్, రూ.75 లక్షల విలువైన ఫోర్డ్ ము స్తాంగ్, రూ.64 లక్షల విలువైన రేంజ్ రోవర్ , రూ.85 లక్షల విలువైన వోల్వో %ఞజ%90 ఉన్నాయి. దేవరకొండ నికర ఆస్తుల విలువ సుమారు 70 కోట్ల వరకూ ఉంటుందని ఒక అంచనా. బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌కు రూ.1 కోటి, ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌కు దాదాపు రూ.40 లక్షలు సంపాదిస్తాడు. అతడు రౌడీ బ్రాండ్ దుస్తులను యూత్ లో బాగా ఎక్కించాడు. అతడికి ఇది కూడా ఒక ప్రధాన ఆదాయవనరుగా మారింది. రష్మిక మందన్న నికర ఆస్తుల విలువ సుమారు 66 కోట్లు. ఈ బ్యూటీకి బెంగళూ రులోరూ. 8 కోట్ల విలువైన విలాసవంతమైన ఇల్లు, ముంబై, గోవా, కూర్గ్ (స్వస్థలం), హైదరాబాద్ (మెట్టినిల్లు)లలో ఆస్తులు ఉన్నాయి. ఖరీదైన కార్లు తన గ్యారేజీలో ఉన్నాయి. ఆడి క్యూ3, రేంజ్ రోవర్ స్పోర్ట్, టయోటా ఇన్నోవా, హ్యుందాయ్ క్రెటా, మెర్సిడెస్-బెంజ్ సి-క్లాస్ కార్లను తన సొంతం చేసుకుంది. విజయ్ - రష్మిక ఔటిం గుల కోసం ఖర్చు లక్షల్లోనే ఉంటుంది. ఈ జంట నిశ్చితార్థం సైలె ంట్ గా కానిచ్చేసి, ఫిబ్రవరిలో మనువాడేందుకు అద్భుతమైన డెస్టినే షన్ వెడ్డింగ్ వెతుకుతున్నారని కథనాలొస్తున్నాయి. దాదాపు 150 కోట్ల నికర ఆస్తులు ఉన్న ఈ జంట, తమ ఆదాయాన్ని నాలుగై దేళ్లలోనే డబుల్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

## బిజీగా ప్రియాంక అరుళ్




టాలీవుడ్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం.. 'ఓజీ'.పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాపై హైప్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రియాంక అరుళ్ మోహన్ ఎంట్రీతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పటికే ప్రియాంక పై విడుదలైన సాంగ్స్, కొన్ని విజువల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మంచి బజ్ క్రియేట్ చేశాయి. తన గ్లామరస్ ప్రెజెన్స్‌తో పాటు, పవన్ కళ్యాణ్‌తో ఉన్న స్క్రీన్ కెమిస్ట్రీకి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఆమె ఇప్పుడు సినిమా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రియాంక తాజాగా ఓజి ప్రమోషన్స్ కోసం బయటికొచ్చి ప్రింట్ మీడియా, వెబ్ మీడియా లకు ఇంటర్వ్యూలు ఇస్తూ చిత్రంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దీంతో ఈ చిత్రం ప్రమోషన్ల అసలైన జోరు మొదలైందని చెప్పవచ్చు. ఇకపై ప్రియాంకతో పాటు- మిగతా ప్రధాన నటీ-నటు-లు కూడా ఈ ప్రమోషన్లలో భాగం కానున్నట్లు- సమాచారం. ఇక ఈ సినిమా పాన్-ఇండియా లెవెల్‌లో తెరకెక్కుతున్న నేపథ్యంలో, ఇతర భాషల్లో కూడా ప్రమోషన్స్ ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఫ్యాన్స్‌లో కుతూహలంగా మారింది. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ఎంట్రీతో ఓజికి హిందీ లోను మంచి మార్కెట్ ఏర్పడింది. అందుకే హిందీలో ప్రత్యేక ప్రమోషన్లు ఎలాన్ చేస్తున్నారా? అన్న ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో చర్చనీయాం శంగా మారింది. ఇప్పుడిప్పుడే మొదలైన ప్రమోషన్లతో సినిమా హంగామా మరింత పెరిగేలా కనిపిస్తుంది. రాబోయే రోజుల్లో ఓజి టీ-మ్ నుంచి ఇంకా పెద్ద ప్రమోషనల్ ఈవెంట్స్, స్పెషల్ ఇంటర్వ్యూ లు, మ్యూజిక్ ఈవెంట్, ప్రీ-రిలీజ్ ఫంక్షన్ లాంటివి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ ప్రమోషన్ లు కలిపి సినిమా కోసం ప్రేక్షకుల అంచనాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయం.

## ప్రభాస్‌తో ప్రశాంత్‌వర్మ మూవీ



జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే మారుతి దర్శకత్వంలో హర్రర్ కామెడీగా రూపొందుతోన్న రాజాసాబ్ త్వరలో విడుదలకు సిద్ధమవుతుతండగా, సందీప్ రెడ్డి వంగా స్పిరిట్, ప్రశాంత్ నీల్ సలార్ పార్ట్ 2, హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడికల్ వార్ డ్రామా ఫౌజీ, నాగ అశ్విన్ కల్కి పార్ట్2 సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికరమైన అప్డేట్ వినిపిస్తోంది. హనుమాన్ సినిమాతో దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ తో ప్రభాస్ కొత్త సినిమా త్వరలోనే ప్రారంభం కానుందని తెలుస్తోంది. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్‌కు సంబంధిం చిన ప్రీ విజువలైజేషన్ పనులను పూర్తి చేశాడని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్, ప్రతి షాట్ ముందే డిజైన్ చేయబడి ఉన్నట్లు-సమాచారం.దీంతో షూటింగ్ ప్రారంభమైన తర్వాత కూడా ఈ ప్రణాళిక ప్రకారం సమర్థంగా పని చేయగలరని అంటున్నారు.ఈ సినిమాకు ప్రస్తుతం 'బ్రహ్మ రాక్షస'అనే వర్కింగ్ -టైటిల్ వినిపిస్తోంది. అయితే, -టైటిల్ మారే అవకాశాలు కూడా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న 'హను-మాన్' సీక్వెల్ 'జై హను-మాన్' పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి.

## సమంతతో 200 కోట్ల
## ఎక్స్‌పెరిమెంట్..?



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 15 ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. కెరీర్ లో కొంత బ్యాడ్ టైం.. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్ధవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కి నెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. సమంత లీడ్ రోల్ లో రక్త్‌బ్రహ్మండ్.. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్‌బ్రహ్మండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200 కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండబోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215